

బుధవారం 3 జూన్ 2026 పేజీలు : 8


# ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" పర్యావరణ వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలి



'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా పర్యా వరణ వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణా ళిక పర్యావరణ వారోత్సవాలు, వర్షాకాలం సన్నద్ధత, గ్రామసభల నిర్వహణ తదితర అంశాలపై హైదరాబాదు నుంచి సిఎస్ రామకృష్ణ రావు, రాష్ట్ర డిజిపి సి.వి ఆనంద్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్ట ర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫ రెన్స్ ద్వారా ఉన్నత స్థాయి స మీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఎస్ మా ట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పర్యావరణ వారోత్స వాలను విజయవంతంగా నిర్వహించా లన్నారు.

# ఆదిలాబాద్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

ఆదిలాబాద్ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లాలో వివిధ అసెంబ్లీ నియోజకవర్గాలలో స్థానిక ఎమ్మెల్యేలు ఈ అవతరణ దినోత్సవం హాజరుకాగా ఆదిలాబాద్ లో జరిగిన ఈ వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ఎస్సీ ఎస్టీ ఓబీ సీ మైనార్టీ వెల్ఫేర్) మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.





# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం త్యాగాల ఫలితం

## అవినీతి, నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రజలకు 24/7 అందుబాటులో ఉండి సేవలు అందిస్తాం

## రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం త్యాగాల ఫలితం అని, అవినీతి, నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రజలకు 24/7 అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని, పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా గారు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ప్రజలకు, కార్యాలయ అధికారులకు, సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## జెకె నగర్లో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన 11వ వార్డు కౌన్సిలర్ మాజీ మున్సిపల్ చైర్మన్ రాజు రా సత్యం

**ఖానాపూర్ జూన్ 2( ప్రజా జ్యోతి )** ఖానాపూర్ పట్టణం మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు జెకె నగర్ కాలనీలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న అడ్లగట్ల ఉమా గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని 11వ వార్డు కౌన్సిలర్ మాజీ మున్సి పల్ చైర్మన్ నిర్మల్ జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు రాజు రా సత్యం ప్రారంభించారు సందర్భంగా మాట్లాడుతూ ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ సహాయ సహకారాలతో పట్టణంలో మొదటిసారిగా మంజూరు అయినటువంటి ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగిందని అలాగే సొంత స్థలం ఉండి ఇండ్లు లేని నిరుపేదలకు రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో భాగంగా సొంత ఇల్లు కట్టుకోవాలన్న నిరుపేదల కల నెరవేరుతుందని ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు న్యాయం జరుగు తుందని అన్నారు సంక్షేమ పథకాలు ప్రజలవద్దకె వస్తున్నాయని ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో దళారులను నమ్మి మోసపోవద్దని



అధికారులై మీ వద్దకు వచ్చి వివరాలు అడుగుతారని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు కంఠం రవి ,ఎంసీ గంగాధర్ కమల్ రాజ్, అనూష, చంద్రకళ,వార్డు ఆఫీసర్ రామకృష్ణ, అధికారులు రాహుల్, రాజు,శ్యామల,హర్ష, తదితరులు పాల్గొన్నారు

# పాత ఎల్లాపూర్ వడ్డెర వాడలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించి

### తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి

**ఖానాపూర్ జూన్ 2 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదలకు మొదటి విడత మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసిన వాటిని ఒకటిగా గ్రామాల్లో ప్రారంభిస్తున్నారు ఈ సందర్భంగా ఖానాపూర్ మండలంలోని పాత ఎల్లాపూర్ గ్రామంలో వడ్డెర కాలనీకి చెందిన తరలపాడు లక్ష్మి కి చెందిన ఇంటిని ఆ గ్రామ సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు బడుగు బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సహకారంతో పనులు పూర్తి చేస్తామని సర్పంచ్ ప్రశాంత్ రెడ్డి అన్నారు ఉదయం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పంచాయతీ కార్యాలయంతో పాటు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో జెండా ఎగరవేసి వేడుకలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు




కవిత,రఘు,దేవి దండగుల నరసయ్య పులియా రాజకుమార్ గ్రామ నాయకులు వెంకటి యోగి రాకేశ్వర్ సాయి ఫీల్డ్ అసిస్టెంట్ యాదవ్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు

## గ్రామాల్లో ఇంకుడు గుంతలు నిర్మించి,దోమల నివారణతో పాటు నీటి నిలువలు కాపాడుకోవాలి

### ఎంపీ ఓ చిక్యాల రత్నాకర్ రావు

**ఖానాపూర్ జున్ 2 (ప్రజా జ్యోతి )** ఖానాపూర్ మండలంలోని ప్రతి గ్రామంలో వాడల్లో ఇంకుడు గుంతలు నిర్మించుకొని నీటి నిలువల తో పాటు దోమల నివారణ చేసుకోవాలని మండల పరిషత్ అధికారి చిక్యాల రత్నాకర్ రావు కోరారు మండలంలోని అడవి సారంగాపూర్ గ్రామంలో గత మూడు రోజుల్లో రెండు ఇంకుడు గుంతలు బోరుబావి వద్ద వాటర్ ట్యాంక్ పరిసర ప్రాంతాల్లో నిర్మించారు గ్రామాల్లో పట్టణాల్లో ప్రజలంతా కలిసి ప్రతి బోరు బావితో పాటు వాటర్ ట్యాంక్ పరిసర ప్రాంతాలతో పాటు మరుగుదొడ్లకు దూరంలో సైతం ఇంకుడు గుంతలు నిర్మించుకున్న ట్లయితే నీటి నిల్వలు ఉండే త్రాగునీటికి ఇబ్బందులు కలగకుండా ఉంటాయని అన్నారు ఈనెల 2 నుండి 12 వరకు ఎస్ జి ఎస్ జె కార్యక్రమం కింద జల వనరుల రక్షణ కొరకు చర్యలవారంగా చేపట్టడం జరుగుతుందని ఇందులో నాణ్యతగా ఇంకుడు గుంతలు





నిర్మించుకున్న వారికి ప్రశంస పత్రాలు ప్రభుత్వపరంగా ఇవ్వడం జరుగుతుందని ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవం తం చేసి గ్రామ పారిశుభ్రతతో పాటు నీటి సమస్యలు లేకుండా చూసుకోవాలని ఎంపీ ఓ రత్నాకర్ రావు కోరారు

## ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించిన ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్

### సొంతింటి కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది



**ఖానాపూర్ జూన్ 2( ప్రజా జ్యోతి)**ఖానాపూర్ నియోజకవర్గంలోని ఉట్నూర్ మండలం కుమ్మరితాండా లో ఐదు ఇందిరమ్మ ఇండ్లను నిర్మల్ డిసిసి అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రారంభింపజేసి స్వీట్లు పంచి లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వంలోని పేదవారి సొంతింటి కల నెరవేరుతుందని.ప్రజలు ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. లబ్ధిదారు ఎమ్మెల్యే కి శాలువాతో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కుమ్మరితాండ నాయక్ రంజిత్ అనారో గ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరితండ సర్పంచ్, గ్రామస్తులు హౌసింగ్ ఏఈ,అధికారులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల పరిరక్షణ చట్టాన్ని తెచ్చిన సీఎం

### రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేసిన ఖానాపూర్ బార్ అసోసియేషన్



**ఖానాపూర్: 2 జూన్( ప్రజా జ్యోతి )** న్యాయవాదుల భద్రత, పరిరక్షణ కోసం న్యాయవాదుల పరిరక్షణ చట్టాన్ని అమలు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కు ఖానాపూర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ, న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకువారి విధి నిర్వహణకు భద్రత కల్పించేందుకు ఈ చట్టం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. న్యాయవాదుల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మట్టేరి రాజశేఖర్, డిసిసి ఉపాధ్యక్షులు న్యాయవాది రాజురా సత్యం ఏజిపి అసిఫ్ అలీ,పసుల రాజలింగం,బక్కశెట్టి కిషోర్,శివ కుమార్,షబ్బీర్ పాషా షేక్ ఖదీర్,నరేంద్రనాథ్,భూమి రవి,వి.రాజశేఖర్, ఆర్. రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జొన్న రైతుల 'గోస'.. కొనుగోలు చేసినా తప్పని తిప్పలు!

## అమ్ముకున్నా ఆరని ఆవేదన: గోడౌన్లకు తరలించడంలో తీవ్ర జాప్యం

**నేరడిగొండ జూన్ 02( ప్రజాజ్యోతి):**గత ఖరీఫ్ సీజన్‌లో కురిసిన భారీ వర్షాల వల్ల పత్తి పంట దెబ్బతిని తీవ్రంగా నష్టపోయిన రైతాంగానికి రబీలో సాగు చేసిన జొన్న పంట కొంత ఊరటనిచ్చింది. బోథ్ నియోజకవర్గంలో నీటిపారుదల సౌకర్యం ఉన్న రైతులు పెద్ద ఎత్తున జొన్న సాగు చేపట్టారు. ఎకరానికి దాదాపు 20 క్వింటాళ్ల వరకు అధిక దిగుబడి రావడంతో, పత్తి నష్టాన్ని జొన్న పంట పూడుస్తుందని రైతులు ఎంతో సంబరపడ్డారు. కానీ, ప్రస్తుత ప్రభుత్వ కొనుగోలు తీరు చూస్తుంటే 'మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా' తయారైందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



**ఎకరానికి 10 క్వింటాళ్లే.. పొమ్మనలేక పొగబెట్టినట్లు!**

రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వమే.. ఎకరానికి కేవలం 10 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామంటూ నిబంధనలు పెట్టడం పై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అంతో ఇంతో ఆర్థిక చేయూతనిస్తుందనుకున్న జొన్న పంటపై ప్రభుత్వం ఇలాంటి పరిమితులు విధించడం 'పొమ్మనలేక పొగబెట్టినట్లు' ఉందని రైతులు మండిపడుతున్నారు.

**కొనుగోలు కేంద్రాల్లోనే నిరీక్షణ.. లారీల జాప్యం!**

నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో వివిధ ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా జొన్నల కొనుగోలు ప్రక్రియ ముగింపు దశకు వచ్చింది. అయితే, రైతు వేదికల సమీపంలో, బహిరంగ పొలాల్లో కొనుగోలు చేసిన జొన్న బస్తాలను పారీలు (తార్పాలిన్లు) కప్పి ఉంచారు. రోజుల తరబడి లారీలను పంపించకపోవడంతో జొన్నలను గోడౌన్లకు తరలించడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. దీంతో రైతులు తమ పంటను కాపాడుకోవడానికి రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్దే నిరీక్షించాల్సి వస్తోంది.

**ఖరీఫ్ ముంచుకొస్తోంది.. వర్షం పడితే పరిస్థితి ఏంటి?**

మరోవైపు కొత్త ఖరీఫ్ సీజన్ సమీపిస్తోంది. మృగశిర కార్తె ప్రవేశిస్తుండటంతో ఎప్పుడు వర్షం పడుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఒక్కసారి వర్షం కురిస్తే బహిరంగ ప్రదేశాల్లో ఉన్న జొన్నలు తడిసి ముద్దవుతాయని, పైగా వర్షం పడితే లారీలు రావడానికి కూడా ఆస్కారం ఉండదని రైతులు ఆందోళన చెందుతున్నారు.ప్రభుత్వాలకు రైతుల బాధలను తీర్చడానికి, పంటను సకాలంలో తరలించడానికి సరైన కార్యాచరణ లేకపోవడం వల్లే ఈ దుస్థితి దాపురించిందని పలువురు రైతులు తమ గోసను వెళ్లబోసుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, మృగశిర కార్తె ప్రవేశానికంటే ముందే యుద్ధ ప్రాతిపదికన లారీలను సమకూర్చి, కొనుగోలు చేసిన జొన్నలను వెంటనే గోడౌన్లకు తరలించి రైతులను ఆదుకోవాలని రైతులు, రైతు శ్రేయోభిలాషులు డిమాండ్ చేస్తున్నారు.

# ఆర్మీ జవాన్ గా రైతుబిడ్డ శ్రీతేజ



**నేరడిగొండ, జూన్ 02(ప్రజాజ్యోతి):** దేశ సేవ చేయడమే లక్ష్యంగా, పట్టుదలతో శ్రమించిన ఒక గ్రామీణ యువకుడు ఆర్మీ జీడీగా ఉద్యోగం సాధించి తన కలని నిజం చేసుకున్నాడు. నిన్న వెలువడిన ఆర్మీ ఫలితాల్లో మండలంలోని తార్నమ్ గ్రామానికి చెందిన ఎట్టం శ్రీతేజ యాదవ్ జవాన్‌గా ఎంపికై సత్తా చాటాడు.సాధారణ వ్యవసాయ కుటుంబానికి చెందిన ఎట్టం ముత్తన్న – రాధ దంపతుల కుమారుడైన శ్రీతేజ ఆర్మీ జీడిగా ఎంపిక కావడంతో అతని తల్లిదండ్రులతో పాటు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా ఉద్యోగం సాధించిన శ్రీతేజ యాదవ్ 'ప్రజాజ్యోతి' ప్రతినిధితో మాట్లాడు తూ.. చిన్నప్పటి నుంచి దేశ సేవ చేయాలనే బలమైన సంకల్పం తనలో ఉండేదని తెలిపాడు."నా తల్లిదండ్రు లు వ్యవసాయం చేస్తూ ఎంతో కష్టపడి నన్ను చదివిం చారు. వారి కష్టానికి ప్రతిఫలం దక్కాలనే పట్టుదలతో, కఠిన శ్రమతో శారీరక, మానసిక పరీక్షలకు సిద్ధమ య్యాను. ఈ రోజు నా లక్ష్యం నెరవేరి, భవిష్యత్తులో దేశ సేవలో భాగస్వామ్యం అయ్యే అవకాశం రావడం ఎంతో గర్వంగా ఉంది" అని శ్రీతేజ ఆనందం వ్యక్తం చేశాడు.ఒక సామాన్య రైతు బిడ్డ ఆర్మీ జవాన్‌గా ఎంపిక కావడంతో తార్నమ్ గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. శ్రీతేజ యాదవ్‌ను గ్రామస్తులు, స్థానిక ప్రజాప్రతినిధు లు, యువకులు శాలువాలతో ఘనంగా సత్కరించి, మిఠాయిలు తినిపించి అభినందనలు తెలియజేశారు. యువతకు శ్రీతేజ ఆదర్శంగా నిలిచాడని వారు కొనియాడారు.

## గ్రామాల్లో ప్రజా అభివృద్ధి కార్యక్రమాల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలి

**ఖానాపూర్ మండల ప్రజా పరిషత్ లో సర్పంచ్ కార్యదర్శుల ప్రత్యేక సమావేశం**

**అడిషనల్ పీడీ నాగవర్ధన్ వెల్లడి**



**ఖానాపూర్ జూన్ 2( ప్రజా జ్యోతి )** ఖానాపూర్ మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజాభివృద్ధి కార్యక్రమాలు అప్రమత్తంగా నిర్వహించి అభివృద్ధికి పాటుపడాలని అడిషనల్ పిడి నాగవర్ధన్ అన్నారు నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల సర్పంచ్ కార్యదర్శులకు మండల స్థాయి అధికారులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాథోడ్ రాధా ఏ ఈ కయ్యం ఎంపీ ఓ రత్నాకర్ రావు తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ తో పాటు గృహ నీటి పన్నులు పూర్తిస్థాయిలో వసూల్ చేసి పంచాయతీలు అభివృద్ధికి సహకరించాలని అదేవిధంగా రోడ్లు డ్రైనేజీలతో పాటు పారిశుద్ధ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు చేరువవ్వాలని కోరారు గ్రామ పరిపాలన సందర్భంగా పలు సూచనలను అడిషనల్ పీడీ తెలియజేశారు

## ఖానాపూర్ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**గ్రామాల్లో పట్టణాల్లో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం**





**ఖానాపూర్ జూన్ 2( ప్రజా జ్యోతి )** ఖానాపూర్ మండలంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం గ్రామాలతో పాటు పలు పంచాయతీల్లో పాఠశా లల్లో జూన్ రెండు మంగ ళవారం ఘనంగా జరిగిం ది మండల కేంద్రంలోని పట్టణ మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక కమిషనర్ సుందర్ సింగ్ తో పాటు మండల ప్రజా పరిషత్ లో ఎంపీడీవో రాథోడ్ రాధా తాసిల్ కార్యాలయంలో సుజాత రెడ్డి తో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు పలు వీధుల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల త్యాగాన్ని నెమరు వేసుకున్నారు ప్రొఫెసర్ జయశంకర్ తో పాటు తెలంగాణ తెలంగాణ తల్లి మహాత్మా గాంధీ తో పాటు పలుచోట్ల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తదితర దేశ భక్తుల జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు

# ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవం

## క్యాంప్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే

## ఐటీడీఏ పీవో మకరందు తో కలిసి మొక్కలు నాటిన వెడ్మ బొజ్జు పటేల్






**ఖానాపూర్ జూన్ 2( ప్రజా జ్యోతి )** ఖానాపూర్ నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఉట్నూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అనంతరం పాత బస్టాండ్ వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం ఉట్నూర్ ఐటీడీఏ లో పీవో మంద మకరందు తో కలిసి రాష్ట్ర ఆవిర్భవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తెలంగాణ తల్లి ప్రొ.జయశంకర్ చిత్రపటాలకు పూల మలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో అధికారులు విద్య వ్యవస్త పైన దృష్టి పెట్టాలని, ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య వ్యవస్త బలోపేతానికి కృషి చేస్తుంది అన్నారు.ప్రజలకు అధికారులకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు,కాంగ్రెస్ పార్టీ తోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు సాధ్యమైందని ఎమ్మెల్యే గుర్తు చేశారు.ఐటీడీఏ పీవో గారితో కలిసి ఐటిడిఏ ప్రాంగణంలో మొక్కలు నాటరు,ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు,కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" పర్యావరణ వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

## వర్షాకాల సన్నద్ధతకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి

## ఈ నెల 4, 6, 8, 10 వ తేదీల్లో గ్రామ సభలు నిర్వహించాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్ 2 ,(ప్రజాజ్యోతి ).** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పర్యావరణ వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పర్యావరణ వారోత్సవాలు, వర్షాకాలం సన్నద్ధత, గ్రామసభల నిర్వహణ, తదితర అంశాలపై హైదరాబాదు నుంచి సిఎస్ రామకృష్ణ రావు, రాష్ట్ర డిజిపి సి.వి ఆనంద్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పర్యావరణ వారోత్సవాలు విజయవంతంగా నిర్వహించాలన్నారు. అన్ని కార్యక్రమాలను ప్రణాళిక ప్రకారం చేపట్టాలన్నారు. ఈనెల 4, 6, 8, 10 వ తేదీలలో గ్రామ, వార్డు సభలను ఏర్పాటు చేసి వివిధ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సభలలో ముఖ్యంగా రైతులకు రానున్న వర్షాకాలం, వాతావరణ పరిస్థితులు, పంటల సాగు వంటి అనేక విషయాలను వివరించాలన్నారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. గ్రామ సభలలో మండల స్థాయి అధికారులు మొదలు కొని ప్రజా ప్రతినిధులు ప్రజలు మహిళా సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున భాగస్వామ్యం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న వర్షాకాలం, ఆకస్మిక వరదలు, విపత్కర పరిస్థితులపై అధికారులు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. పోలీసులు, అడ్మినిస్ట్రేటివ్ విభాగాలు పరస్పరం సమన్వయంతో ఉండాలని తెలిపారు.జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి ఈ వీసీలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ వారోత్సవాలను పకడ్బందీగా



నిర్వహిస్తామని తెలిపారు. రాబోయే వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈనెల 4, 6, 8, 10 తేదీలలో గ్రామ వార్డు సభలు ఏర్పాటు చేసి వివిధ అంశాలపై రైతాంగానికి, ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. దీంతో పాటుగానే ఎస్ఐఆర్ ప్రక్రియపై కూడా ప్రజలకు అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. అనంతరం తహసిల్దార్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ సభలను విజయవంతంగా నిర్వహించాలన్నారు. పెండింగ్ భూభారతి, సాదా బైనామా దరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరిస్తూ ఉండాలని ఆదేశించారు. ఈ వీసీలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, ఎస్ డిసిఎల్ఎ నాయక్వాడి జల కుమారి, డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిపివో శ్రీనివాస్, సిపివో గంగారెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ కోర్టులో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

### జెండా ఎగరవేసిన మెజిస్ట్రేట్ భవిష్య



**ఖానాపూర్ జూన్ 2( ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖానాపూర్ కోర్టు ప్రాంగణంలో మెజిస్ట్రేట్ భవిష్య జెండా ఎగరవేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జె ఎఫ్ సి ఎం కోర్టు (ఖీూజ) మేజిస్ట్రేట్ భవిష్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో జే ఎఫ్ సి ఎం కోర్టు మెజిస్ట్రేట్ భవిష్యతో పాటు న్యాయవాదులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం అన్ని రంగాల్లో విశేష పురోగతి సాధించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మట్టేరి రాజశేఖర్,ఏజిపి అసిఫ్ అలీ,పసుల రాజలింగం,బక్కశెట్టి కిషోర్,శివ కుమార్,షబ్బీర్ పాషా షేక్ ఖదీర్,నరేంద్రనాథ్,భూమి రవి,రాజశేఖర్,, కోర్టు సిబ్బందీ తదితరులు పాల్గొన్నారు.

## కుంటాల పంచాయతీ కార్యలయంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

### జక్కుల గజేందర్ సర్పంచ్ :-

### రాజాబాపు పంచాయతి కార్యదర్శి :-



**కుంటాల జూన్ 02 ( ప్రజాజ్యోతి)** ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఆత్మబలిదానాలు చేసుకొని ప్రత్యేక తెలంగాణ కోసం పోరాటం చేసిన అమరవీరులని గుర్తు చేసుకోవాలని సర్పంచ్ జక్కుల గజేందర్ అన్నారు .మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకల సందర్భంగా సర్పంచ్ జక్కుల గజేందర్ జాతీయ జెండాను ఎగరవేస్తూ.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, తెలంగాణ స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలకు పూలమాలలు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజాస్వామ్య పునాదులపై సరికొత్త తెలంగాణను నిర్మించుకుందాం అన్నారు. అలాగే అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా తెలంగాణను సుభిక్షంగా వారికి మనమిచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. రాష్ట్రం సాధించిన ప్రగతిలో అమరవీరుల బలిదానం ఎప్పటికీ గుర్తుండిపోతుందని, వారి ఆశయ సాధన కోసం ప్రభుత్వ శుద్ధ శుద్ధితో పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో, మాజీ చేర్మెన్ జుట్టు లక్ష్మణ్, పడకంటి ధత్తు, మదవరవు, ఉప సర్పంచ్ రమణ, గజేందర్,సాట్ల శ్రీనివాస్, మాల గజ్జరాం, జుట్టు అభిషేక్, సారంగాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సబ్బిడి గజేందర్, తదితరులు పాల్గొన్నారు

## స్టేట్ ఎస్సి సెల్ వైస్ ప్రసిడెంట్ కు ఘన సన్మానం




**కుంటాల జూన్ 02 (ప్రజాజ్యోతి)** టిపిసిసి ఎస్సి సెల్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గా నియమితులైన డిసిసిబి డైరెక్టర్ అదిలాబాద్, తుర్పటి వెంకటేష్ ని కల్లూరు గ్రామానికి చెందిన వెంకటేశ్, సు మిత్ర బృందం భర్కుంట నవీన్, ఈసారం మల్లేష్ గౌడ్, కందం సురేష్, వెంకన్న, ఆయనను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాపై నమ్మకంతో ఇచ్చిన ఈ పదవిని బాధ్యతగా తీసుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు

## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వెంటనే ముగించాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**





**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్ 2 ,( ప్రజాజ్యోతి ).** వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వెంటనే ముగించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం దస్తురాబాద్ మండలంలోని బుట్టాపూర్, రేవోజీపేట్ గ్రామాలలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ధాన్యం కొనుగోలు తీరును పరిశీలించారు. అధికారులతో మాట్లాడుతూ, మండలంలోని మొత్తం కొనుగోలు కేంద్రాలు, వచ్చిన పంట దిగుబడి, ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం, గోదాములకు మిల్లులకు తరలించిన ధాన్యం, ఇంకా కొనుగోలు చేయాల్సిన ధాన్యం, అందుబాటులో ఉన్న హమాలీలు తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్థానిక రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు ప్రక్రియ సక్రమంగా జరుగుతుందో లేదో అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలుపై రైతులు ఏమాత్రం ఆందోళన పడవలసిన అవసరం లేదని, ప్రతి గింజ ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ తనిఖీలలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌరసరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్, తహసిల్దార్ యాదవ రావు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన సర్పంచ్ పెంట దశరత్**



**కుంటాల జూన్ 2 (ప్రజాజ్యోతి)** కల్లూరు గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ పెంట దశరత్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమర వీరులను స్మరించు కుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ గీతాలాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తెలంగాణ 13 వ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**మామడ జూన్ 3 ( ప్రజా జ్యోతి)** మామడ మండలంలోని పొన్కల్ గ్రామంలో గల ప్రభుత్వ హోమియో వైద్యశాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిట్యాల లక్ష్మి రాజా రెడ్డి, మరియు హోమియో వైద్యాధికారి ఏం.సంతోష్ ఫార్మసిస్ట్ నర్స రెడ్డి, హోమియో వైద్యశాల స్టాప్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కుమారి లో ఘనంగా ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం!



**నేరడిగొండ, జూన్ 02 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ప్రత్యేక అధికారి (స్పెషల్ ఆఫీసర్) రాజేందర్, పంచాయతీ కార్యదర్శి దత్త హరి, ఉప సర్పంచ్ ఆడేపు రవిలు కలిసి రిబ్బన్ కట్ చేసి ఇందిరమ్మ ఇండ్లను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని పేర్కొన్నారు. ఇండ్ల ప్రారంభోత్సవంతో లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శంభు, కారోబార్ రాజు, ప్రజా ప్రతినిధులు పి.వి. రమణ, విజయలక్ష్మి, శ్రీకాంత్ ఇతర ప్రజాప్రతినిధులతో పాటు గ్రామస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రాయి గూడ లో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన సర్పంచ్



**సిరికొండ, జూన్ 2 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలం లోని రా యగూడ గ్రామంలో నూతనం గా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల ను స్థానిక సర్పంచ్ పెందూర్ లక్ష్మణ్ రావు తో కలిసి మంగ ళవారం సిరికొండ ఎంపీడీవో సంతోష్ కుమార్ ప్రారంభించా రు. అనంతరం లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు శుభా కాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా ఎంపీడీవో మాట్లాడు తూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా చూడాలని, పనులు నెమ్మదిగా ఉన్నచోట లబ్ధిదా రులతో సంప్రదించి సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్యల ను పరిష్కరించాలని సూ చించారు. ఈ. కార్యక్రమంలో గ్రామ పటేల్ పంద్రం హన్మంత్ రావు, మహాజన్ సిడం మదన్, సిడాం లక్ష్మీ బాయి, సిడాం జైవంత్ రావు, ఆత్రం శంబు, అమృత్ రావు, జుగ్నక్‌లచ్చు, హన్మంత్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## పొన్కల్ లో వైభవంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**భారత రాష్ట్ర సమితి జెండా ఎగరవేసిన గ్రామ బి ఆర్ ఎస్ నాయకులు**



**మామడ జూన్ 3 ( ప్రజా జ్యోతి)** మామడ మండలంలోని పోన్కల్ గ్రామంలో పొన్కల్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ బీ ఆర్ ఎస్ నాయకులు పొన్కల్ బస్టాండ్ వద్ద భారత రాష్ట్ర సమితి జెండాను ఎగరవేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం కార్యకర్తలు స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా కొరిపెల్లి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఆత్మ బలిదానాలు చేసుకొని ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేసిన అమరవీరులను గుర్తుచేసుకొని, ప్రత్యేక రాష్ట్రం కొరకు అనేక జేఏసీలు పనిచేశాయని గుర్తు చేస్తూ అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో అమరవీరుల ఆశయాలకు అనుకూలంగా తెలంగాణను సుభిక్షంగా వారికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షుడు నిమ్మ తోట గంగారెడ్డి, చిట్యాల రాజా రెడ్డి, బెజ్జంకి రాజు, మెట్టు రమేష్, పెద్దింటి చంద్రయ్య, ధ్యగల అశోక్, లింగన్న పోషన్న తదితలులు ఉన్నారు

# దక్షిణ ముఖి హనుమాన్ ఆలయ అభివృద్ధికి రూ 5 లక్షలు

## మున్సిపల్ చైర్మన్ బండారి అనూష
## ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనసన్మానం



**ఆదిలాబాద్ టౌన్, జూన్ 2 (ప్రజా జ్యోతి)** దక్షిణ ముఖి హనుమాన్ ఆలయంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తామని, ప్రస్తుతం షెడ్ నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు మంజూరు చేయిస్తానని పురపాలక సంఘం అధ్యక్షురాలు అనూ ష బండారి అన్నారు. ఆదిలా బాద్ జిల్లా కేంద్రంలోని ఆర్టిఓ ఆఫీస్ రోడ్డు లైన్ అష్టలక్ష్మి జి న్నింగ్ మిల్ ప్రక్కన సుందరయ్య నగర్ దక్షిణముఖి దిక్షా హనుమాన్ మందిర ఆలయ ప్రాంగణంలో పౌర్ణిమ అన్నదాన వితరణ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం దక్షిణాముఖి ఆంజనేయ ఆలయంలో అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదిలాబాద్ పురపాలక సంఘం ప్రథమ పౌరురా లైన అనూష సతీష్ బండారి ముఖ్యఅతిథిగా హాజరయ్యా రు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి దక్షిణముఖి హనుమాన్ ఆలయాభివృద్ధి కో సం శ్రీ రామదూత సుందర కాండ మిత్రమండలి సమిష్టి కృషితో ఈ ఆలయం రోజు రోజుకి అభివృద్ధి చెందడం చాలా సంతోషకరమైన విషయమని, ఈ కమిటీ సభ్యులు చేస్తున్న సామాజి క సేవకు కమిటీ సభ్యులనే అందరిని అభి నందించారు. ప్రతి శనివారం మంగళవారం సాయంత్రం 8 గంటల నుంచి 9 గంటల వరకు సుందరకాండ పారాయణం చేయడం ప్రతి పౌర్ణిమ రోజు 24 గంటలు సుందర కాండ పారాయణ చేయడం అనంతరం ఆలయం లో స్వచ్ఛందంగా ఆలయ కమిటీ భక్తులు కమిటీ సభ్యులు స్వ చ్ఛందంగా అన్నదాన కార్య క్రమం నిర్వహించడం ఒక గొప్ప పుణ్య కార్యక్రమము అని అన్నారు. ఈ ఆలయ అభి వృద్ధి కోసం విశేషంగా కృషి చేస్తున్న ఆలయ కమిటీ స భ్యులకు, పూజారులకు దక్షి ణముఖి ఆంజనేయ స్వామి కటాక్షం ఉండాలని, రాబోయే రోజులలో ఆలయ అభివృద్ధి కోసం తన వంతు సహాయ స హకారాలు అందిస్తానని, త్వరలోనే ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్చార్జి కంది శ్రీని వాస్ రెడ్డితో మాట్లాడి దక్షిణ ముఖ్య ఆలయ ప్రాంగణంలో 5 రూ లక్షల రూపాయలతో షెడ్ నిర్మాణం చేపడతామని అన్నారు. రాబోయే రోజులు తన వంతు సహాయ సహకారాలను మునిసిపా లిటీ నుంచి అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆ లయ కమిటీ అధ్యక్షులు విగ్నే శ్వర్ కమిటీ సభ్యులు జాదవ్ కిరణ్ కుమార్ దక్షిణముఖి ఆ లయ పంతులు ఆశిష్ శుక్ల బా రెడి రాజు విట్టల్ పవన్ పింగ్లీ బ్రహ్మచారి కోట కిరణ్ సామాజిక సేవకుడు బండారి దేవన్న రేణుకాదేవి అభిజ్ఞ నాయక్ తదితరులు అందరు కలిసి బండారి సతీష్ అనూష కుటుంబ సభ్యులను శాలువాతో సన్మానించా రు. ఈ కార్యక్రమంలో ఆలయ భక్తులు పాల్గొన్నారు. అనంతరం 500 మందికి అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు.

# కేసీఆర్ ధృడ సంకల్పం వల్లే ప్రత్యేక రాష్ట్రం



**దిలావర్ పూర్ , జూన్ 2 ,(ప్రజాజ్యోతి).** దిలావర్ పూర్ మండలం లో బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ రాష్ట్ర అవిర్భవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరిశిచి జాతీయ గీతాన్ని ఆలపించారు. కెసిఆర్ ధృడ సంకల్పం వల్లే ప్రత్యేక రాష్ట్రం సిధించిందనీ బీఆర్ఎస్ దిలవార్ పూర్ మండల కన్వీనర్ చిన్నారెడ్డి అన్నారు తెలంగాణ అవరణ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు ప్రజల కష్టాలు చూసి కేసిఆర్ సాగించిన ఉద్యమానికి ప్రజల ఐక్యపోరటం తోడవడంతో తెలంగాణా కల సాకరమైందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ ఊరికే రాలేదు; దాని వెనుక ఒక నాయకుడి 14 ఏండ్ల ఉద్యమ తపస్సు ఉన్నది. పరాయి పాలకుల గుండెల్లో సింహగర్జన చేసి, ఢిల్లీ పీఠం మెడలు వంచి స్వరాష్ట్రాన్ని సాకారం చేసిన కేసీఆర్ పట్టుదల, రాబోయే తరాలకు ఒక దిక్సూచి అన్నారు. అలా అడ్డంకులనే ఆయుధాలుగా మార్చి స్వరాష్ట్రం కల నెరవేర్చిన చారిత్రక పురుషుడు కేసీఆర్' అని అన్నారు సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి అనునిత్యం, అడుగడుగునా జరుగుతున్న అన్యాయాన్ని చూసి చలించిపోయిన కేసీఆర్ ప్రత్యేక తెలంగాణ సాధన ఒక్కటే అన్ని సమస్యలకు పరిష్కారమని భావించి టీఆర్ఎస్ పార్టీని స్థాపించారు. 14 ఏండ్లు అలుపెరుగని పోరాటం చేసి, ఎన్నో సవాళ్లను ఎదుర్కొని, దశాబ్దాల స్వరాష్ట్ర సాధన కలను సాకారం చేశారు. జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమే ఈ రాష్ట్ర మన్నారు. కార్యక్రమంలో పలువురు మండల నాయకులు పాల్గొన్నారు.

## సోనాల లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**సోనాల, జూన్ 02 ( ప్రజాజ్యోతి ):** సోనాల మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు స్థానిక మండల రెవెన్యూ అధికారి కార్యాలయంలో, అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మార్వో మల్లేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించా రు. ఈ కార్యక్రమంలో సోనాల గ్రామ సర్పంచ్ యల్ల బిందుజ సుధీర్ రెడ్డి, ఉప సర్పంచ్ తుల శ్రీకాంత్, మండల కన్వీనర్ గాజుల పోతన్న, డిసిసి సెక్రటరీలు లోలపు పోశెట్టి, హరి సింగ్ మరియు మండల నాయకులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## బిజెపి మామడ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతార దినోత్సవ వేడుకలు



**మామడ జూన్ 3 ( ప్రజా జ్యోతి)** మామడ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మామడ మండల శాఖ ఆధ్వర్యంలో జూన్ 2 న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మామడలోని ఆటో బస్టాండ్ అంగడి బజారు వద్ద గల చత్రపతి శివాజీ విగ్రహం ముందర త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు.ఆనాడు తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు సుష్మ స్వరాజ్ రాష్ట్రానికి మద్దతుగా నిలిచిందని అందువల్లే ప్రత్యేక రాష్ట్రం సాధనకు బిజెపి పూర్తి మద్దతుగా ఉందని ఆనాటి విషయాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మామడ మండలం బిజెపి అధ్యక్షుడు బత్తుల రంజిత్ కుమార్ , మండల ప్రధాన కార్యదర్శి లక్క వెంకట్ రమణ, మండల సర్పంచులు పందిరి సురేష్, సచిన్, జంగిలి మల్లయ్య, జక్కుల మల్లేష్, తిరుపతి, అశ్విన్ రెడ్డి, నాయకులు గోవర్ధన్ ,ప్రవీణ్, నరేష్, శమంత్ రెడ్డి, శ్రీనివాస్, భీమేష్ మొదలు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్,



**నేరడిగొండ జూన్ 02( ప్రజాజ్యోతి):** నేరడిగొండ మండలంలోని వాంకిడి గ్రామానికి చెందిన ఆడిగేం లక్ష్మీ – ప్రభాకర్ దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బోథ్ నియోజకవర్గ శాసనసభ్యులు అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి నూతన గృహాన్ని ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందేలా చూసే బాధ్యత తనదేనని స్పష్టం చేశారు. "అర్హులైన లబ్ధిదారులు ఇండ్ల కోసం ఎక్కడికీ, ఎవరి చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. మేమే మీ ఇంటికి వచ్చి పరిశీలించి ఇల్లు మంజూరు చేస్తాం. నియోజకవర్గంలో గూడు లేని ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అందించడమే మా లక్ష్యం" అని ఆయన హామీ ఇచ్చారు.ఈ గృహ ప్రవేశ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో ఎంపీడీఓ, హౌసింగ్ శాఖ అధికారులు. మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, స్థానిక సర్పంచ్ జ్యోతి. అనిల్ యాదవ్, మాజీ సర్పంచ్ రాజు, నజీర్, రవీందర్ రెడ్డి, భారత్, శ్రీను, అశోక్ తదితరులు ఉన్నారు.కొత్త ఇంట్లోకి అడుగుపెట్టిన లక్ష్మీ – ప్రభాకర్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## కల్యాణ లక్ష్మి షాదీముబారక్ చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే

**తహసీల్దార్ ఆడే కమల్ సింగ్**

**సర్పంచ్ జక్కుల గజేందర్**



**కుంటాల జూన్ 02 (ప్రజాజ్యోతి)** కుంటాల కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రామారావు పటేల్, భాజపా ప్రభుత్వం పేద మహిళలకు అన్ని విధాలుగా సహాయ సహాకరలు అందించే దిశగా ఉంటుందని ఆయన అన్నారు, మంగళవారం రోజున మండల కేంద్రమైన కుంటాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రైతు వేదికలో కుంటాల మరియు అంబకంటి తదితర గ్రామాలకు సంబంధించి న కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు, అనంతరం విట్టాపూర్ గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశలలో పాల్గొని ఇల్లు లేని ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా కృషి చేస్తామని ఆయన సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కుంటల సర్పంచ్ గజేందర్, తహసీల్దార్ అడే కమల్ సింగ్,ఎంపిడిఓ అల్లాడి వనజ, ఎంపిఓ ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు,

## ఖానాపూర్ మున్సిపల్ కోఆప్షన్స్4 సభ్యులకు నోటిఫికేషన్ జారీ

**ఈనెల 10 వరకు దరఖాస్తుల స్వీకరణ కమిషనర్ సుందర్ సింగ్ వెల్లడి**

**ఖానాపూర్ జూన్ 2( ప్రజా జ్యోతి )** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీకి చెందిన కోప్షన్ సభ్యుల ఎంపికకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు కమిషనర్ సుందర్ సింగ్ తెలిపారు మున్సిపల్ పరిపాలనలో ప్రత్యేక పరిజ్ఞానం లేదా అనుభవం కలిగి ఉన్న ఇద్దరు వ్యక్తులు అందులో ఒకరు మహిళ తోపాటు, మరో ఇద్దరుకో ఆప్షన్స్ సభ్యులు మైనార్టీకి చెందిన వారు కాగా అందులో ఒకరు మహిళ తప్పనిసరి కాగామొత్తం నలుగురు కో ఆప్షన్ సభ్యులకు ఎంపిక ప్రభుత్వ ఆదేశానుసారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈనెల 3 నుంచి 10వ తేదీ వరకు 7 రోజుల వరకు ఆసక్తిగల వ్యక్తులు దరఖాస్తులు చేసుకోవాలని కమిషనర్ సుందర్ సింగ్ ప్రకటనలో కోరారు

## ఘనంగా తెలంగాణ 13 వ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు




**దిలావర్ పూర్ , జూన్ 2 ,( ప్రజాజ్యోతి ).** దిలావర్ పూర్ మండల కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవిర్భవ వేడుకలను నిర్వహించారు.ఈ సంధర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరిశీచి అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు.రాష్ట్ర అభివృద్ధి సంక్షే మ పథకాల అమలుకు సమిష్టిగా కృషి చేయాలని అధికారులు పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో రమేష్, అరుణ, గోవర్ధన్, బోసు,దివ్యరెడ్డి,తో పాటు వివిధశాఖల అధికారులు, సిభంది పాల్గోన్నారు.

## త్రిబుల్ ఐటీ లో సేటు సాధించిన విద్యార్థినికి సత్కారం



**బాసర జూన్ 2 (ప్రజా జ్యోతి)** బాసర ఆర్జీయూకేటీ యూనివర్సి టీకి మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలకు చెందిన విద్యార్థినిలు ఎంపికయ్యారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని బాసర త్రిబుల్ ఐటీ కి ఎంపికైన చెట్టుకింద జ్యోతి, ఫిర్దోస్ భాను, లను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజశ్రీ ఉపాధ్యయులు శాలువతో సత్కరించారు. విద్యార్థులు మరెన్నో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

## కుల దేవతకు మొక్కులు తీర్చుకున్న వార్డు మెంబర్




**బాసర జూన్ 2 (ప్రజా జ్యోతి)** బాసర ప్రసిద్ధ పుణ్య క్షేత్రంలో రేణుకాపూర్ లోని హనుమాన్ ఆలయం వద్ద గల పుట్టి మైసమ్మ తల్లికి పుట్టీ కుటుంబాలు ప్రత్యే కంగా బోనాలు సమర్పించి తమ మొక్కులను చెల్లించు కున్నారు.ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లాకు చెందిన శ్రావణి నవీన్ గౌడ్ దంపతులు 243గజాల భూమిని విరాళంగా ఇచ్చి అందరికీ ఆదర్శంగా నిలవడం అభినందనీయమని గ్రామస్తులు కొనియాడారు. అనం తరం దంపతులను పుట్టి కులస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తీగల వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ పోతుగంటి సతీష్ రావు,ఉపసర్పంచ్ సయ్యద్ అలీ,విడిసి అధ్యక్షు డు నూకం లింగారావు, వార్డు సభ్యులు పుట్టి లక్ష్మీ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## సైనికులై.. దేశ సేవకులై అండగా నిలిచారు ఇద్దరు అన్నదమ్ములు..



**బాసర జూన్ 2 (ప్రజా జ్యోతి)** భారత సైన్యంలో చేరి దేశసేవ చేయాలనే ఉన్నత ఆశయం, ఆకాంక్ష ఉన్న ఒకే కుటుంబం లోని ఇద్దరు అన్నదమ్ములకు అవకాశం వచ్చింది.ఒకరు అగ్నివీర్ లో ఎంపిక కాగా మరొకరు ఆర్మీ ఉద్యోగంలో చేరారు. బాసర గ్రామానికి చెందిన మైలోల్లా సురేఖ నారాయణరావు దంపతులకు చెందిన విగ్నేష్ రావు అగ్నివీర్ లో ఎంపిక కాగా చిన్న కుమారుడు రంజిత్ రావు ఇండియెన్ ఆర్మీలో సెలెక్ట్ అయ్యాడు.ఇద్దరు కుమారులు దేశ సేవ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు వారి తల్లిదండ్రులు.దీంతో ఇద్దరు అన్నదమ్ములు ఉన్నతమైన ఉద్యోగం పొందడం ఎంతో అభినందనీయమని గ్రామస్తులు వారిని అభినందించారు. గ్రామాల్లోని యువకులు ప్రభుత్వ పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబర్చి ఉద్యోగాలకు ఎంపిక కావడం హర్షనీయమన్నారు.

## తెలంగాణ స్ఫూర్తి ప్రదాత కెసిఆర్ ఏ

**ఖానాపూర్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలొ**

**బిఆర్ఎస్ ఇంచార్జ్ జాన్సన్ నాయక్**



**ఖానాపూర్ జూన్ 2( ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్రం రావడానికి స్ఫూర్తి ప్రదాత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అని అసెంబ్లీ బి ఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ జాన్సన్ నాయక్ అన్నారు నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని తెలంగాణ తల్లి చౌక్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సోయబ్ హుస్సేన్ కౌన్సిలర్లు రాజా గంగన్న తోడసం ఇందిరా పట్టణ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గౌరీకర్ రాజు నాయకులు పుప్పాల గజేందర్ కొప్పుల ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు తెలంగాణ రాష్ట్రానికి ఎందరో అమరులయ్యారని తెలంగాణ రాష్ట్రానికి తీసుకురావడంలో ముఖ్యంగా ప్రొఫెసర్ జయశంకర్ తో పాటు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి కృషి ఎంతో ఉందని పలువురు అన్నారు

## ఆర్జీయూకేటీ బాసరలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**బాసర జూన్ 2 (ప్రజా జ్యోతి)** రాజీవ్ గాంధీ సాంకేతిక విశ్వవిద్యాలయం బాసర క్యాంపస్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుక లు మంగళవారం అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి గౌరవ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ ఏ గోవర్ధన్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వివిధ విభాగాధిపతులు, అసోసియేట్ డీన్లు, అధ్యాప కులు, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థుల సమక్షం లో తెలంగాణ అమరవీరులను స్మరిస్తూ వారికి ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ ఏ గోవర్ధన్ విద్యార్థులను, సిబ్బందిని ఉద్దేశించి కీలక ఉపన్యాసం చేశారు. అమరవీరుల త్యాగాల ఫలంగా సిద్ధించిన తెలంగాణ రాష్ట్రం భవిష్యత్తులో మరింత బంగారు మయం కావాలని ఆకాంక్షించా రు. ఈ త్రిబుల్ ఐటీలో చదువుతున్న విద్యార్థులు పట్టుదలతో చదివి, భవిష్యత్తులో అత్యున్నత స్థానాల్లో రాణించి సమాజానికి దిక్సూచిగా నిలవాలని పిలుపునిచ్చారు. అదే విధంగా, ఇక్కడి ఉద్యోగులందరి సహాయ సహకారాలతో, ఉమ్మడి కృషితో రాబోయే రోజుల్లో ఆర్జీయూకేటీ బాసర విశ్వవిద్యాలయం దేశంలోనే ఒక గొప్ప ఉన్నత స్థితికి చేరుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాల్లో అసోసియేట్ డీన్లు డా.జి.నాగరాజు, డా. మహేశ్, శేఖర్ శీలం, డా. ఎస్ విట్టల్ తోపాటు వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని యం. రామకృష్ణ, డాక్టర్ బి విజయ్ కుమార్, శ్యాంబాబు, రవి కిరణ్, వసంత, నగేష్ సమర్థవంతంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విట్టాపూర్‌లో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే రామారావు పటేల్





**బాసర జూన్ 2 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ రోజు కుంటాల మండలంలోని విట్టాపూర్ గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమానికి ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించి, నూతన గృహాల్లోకి ప్రవేశించిన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం పేద ప్రజలకు సొంత ఇంటి కలను సాకారం చేసే దిశగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వలు కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ (జవీ=ఫీ) కింద మంజూరైన ఆర్థిక సహాయ చెక్కును, కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నూతన ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ సుహాసిని రవీందర్

**కుంటాల జూన్ 02 (ప్రజాజ్యోతి)**కుంటాల మండలంలోని లింబా బీ గ్రామంలో ఇందిరమ్మ గృహ పథకంలో మంజూరై నిర్మాణాలను పూర్తి చేసుకున్న గృహాన్ని సర్పంచ్ సుహాసిని రవీందర్ మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గ్రామానికి మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ప్రతిరోజూ పరిశీలించామని అన్నారు. లబ్దిదారుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ..నిర్మాణాలను వేగంగా పూర్తయ్యేందుకు తమవంతు సహకారం అందించామని తెలిపారు. ఈ క్రమంలో మంగళవారం ఇందిరమ్మ గృహ ప్రవేశాలను ప్రారంభించామని అన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్, జిపి కార్యదర్శి, జిపిఓ, జిపి



కార్యవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎందరో త్యాగాల ఫలితం మూలంగా స్వరాష్ట్ర సాధన

**బాసర జూన్ 2 (ప్రజా జ్యోతి)**ఎందరో అమరుల త్యాగాల ఫలితం మూలంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని ఎమ్మెల్యే రామరావ్ పటేల్ అన్నారు. మంగళవారం బైంసా ఏరియా ఆసుపత్రి లో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండా ఎగరవేసిన అనంతరం ఆయన మాట్లాడారు. అమరుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రం ఆవిర్భవించి 12 సంవత్సరాలు పూర్తయిందని, రాష్ట్రం అభివృద్ధివైపు అడుగులు వేస్తుందన్నారు. ఆంధ్ర నాయకుల పాలనలో రాష్ట్రానికి అడుగడుగున అన్యాయం జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి ఏజెండాగా ముందుకు సాగుతున్నారని ఆయన హయంలో రాష్ట్ర భరిత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైద్యులు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



**ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఆవిర్భావ వేడుకలు**

భైంసా లోని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ నివాసంఎస్. ఎస్. జిన్నింగ్ ఫ్యాక్టరీ లో బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. బిజెపి పట్టణ అధ్యక్షులు రావుల రాము జాతీయ జెండాను ఎగవేశారు. వేడుకల్లో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ మున్సిపల్ చైర్మన్ తుమొల్ల దత్తాత్రి, కౌన్సిలర్లు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు



**సారంగాపూర్, జూన్ 02,ప్రజా జ్యోతి** మండల కేంద్రం లో 13 వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల ఆఫీసులో అత్యంత ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఎంతోమంది అమరవీరుల త్యాగాలు, సుదీర్ఘ పోరాటాల ఫలితంగా సిద్ధించిందని గుర్తుచేశారు. ఎందరో మహానుభావుల బలిదానాలను స్మరించుకుంటూ,వారి ఆశయాల కు అనుగుణంగా తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమం లో మండల అధికారులు,నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన సర్పంచ్ చిట్యాల లక్ష్మి**



**మామడ జూన్ 2 (ప్రజా జ్యోతి)** పోన్కల్ గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ లక్ష్మీ రాజా రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమర వీరులను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ గీతాలాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తెలంగాణ 13 వ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకలు



**సారంగాపూర్, జూన్ 02,ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో తెలంగాణ 13వ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ మాజీ సర్పంచ్ దేవి శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోల్లెడ భోజరెడ్డి, సింగం లక్ష్మీనారాయణ గౌడ్, దత్తురామ్, సంపెంగల గంగన్న,లక్ష్మణ్,వంగ చంద్రశేఖర్ రెడ్డి, సతీష్ గౌడ్, గట్టు గంగాధర్, ప్రేమ్ సింగ్, శ్రీధర్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక” పర్యావరణ వారోత్సవాలు ఘ నంగా నిర్వహించాలి



రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 2 (ప్రజా జ్యోతి)**“ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక” కార్యక్రమంలో భాగంగా పర్యా వరణ వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పర్యావరణ వారోత్సవాలు, వర్షాకాలం సన్నద్ధత, గ్రామసభల నిర్వహణ తదితర అంశాలపై హైదరాబాదు నుంచి సిఎస్ రామకృష్ణ రావు, రాష్ట్ర డిజిపి సి.వి ఆనంద్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్ట ర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫ రెన్స్ ద్వారా ఉన్నత స్థాయి స మీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మా ట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పర్యావరణ వారోత్స వాలను విజయవంతంగా నిర్వహించా లన్నారు. అన్ని కార్యక్రమాల ను ముందస్తు ప్రణాళిక ప్రకారం చేపట్టాలన్నారు. ఈనెల 4, 6, 8, 10 వ తే దీలలో గ్రామ, వార్డు సభలను ఏర్పాటు చేసి వివిధ అంశా ల పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచిం చారు. ఈ సభల లో ముఖ్యంగా రైతులకు రానున్న వర్షాకాలం, వాతావరణ పరిస్థితు లు, పంటల సాగు వంటి అనేక విషయాలను వివరించాల న్నారు. ఎస్ ఐఆర్ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించాలని పేర్కొన్నా రు. గ్రామ సభలలో మండల స్థాయి అధికారులు మొదలు కొని ప్రజా ప్రతినిధులు, ప్రజలు, మహిళా సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున భాగస్వామ్యం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న వర్షాకా లం, ఆకస్మిక వరదలు, విపత్కర పరిస్థి తులపై అధికారులు ముంద స్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, పోలీసులు, అడ్మిని స్ట్రేటివ్



విభాగాలు పరస్పరం సమన్వయంతో పని చేయాలని తెలిపారు.

**ఆదిలాబాద్ జిల్లాలో పకడ్బందీగా ఏర్పాట్లు**

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆదిలాబాద్ కలెక్టరేట్ వీసీ హా ల్ నుంచి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ అధికారులతో కలిసి హాజ రయ్యారు. ఈ సందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పర్యావరణ వారోత్సవాలను ప కడ్బందీగా నిర్వహిస్తామని తె లిపారు. రాబోయే వర్షాకాల న్ని దృష్టిలో ఉంచుకొని జిల్లా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జా గ్రత్త చర్యలు తీసుకుంటామని చెప్పారు. సిఎస్ ఆదేశాల ప్రకారం ఈనెల 4, 6, 8, 10 తేదీలలో గ్రామ, వార్డు సభలు ఏర్పాటు చేసి వివిధ అంశాల పై రైతాంగానికి, ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తా మన్నారు. దీంతో పాటుగానే ఎస్ఐఆర్ ప్రక్రియపై కూడా ప్ర జల్లో చైతన్యం తీసుకువస్తామ ని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ సమీక్షిస్తూ, క్షేత్రస్థాయిలో గ్రా మ సభలను అత్యంత విజ య వంతంగా నిర్వ హించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా పెండింగ్‌లో ఉన్న భూభారతి, సాదా బైనామా దరఖాస్తుల ను వెంటవెంటనే పరిశీలించి, త్వరిత గతిన పరిష్కరించాలని రెవె న్యూ అధికారులను ఆదేశిం చారు. ఈ వీసీ, సమావేశంలో ఐటిడిఏ పిఓ మంద మకరందు, అదనపు కలెక్టర్లు ఆర్. ఎ స్.చిత్రు, ఎస్.రాజేశ్వర్, డి ఆర్డిఓ రవీందర్, జడ్పీ సీ ఈ ఓ రవి, డిపివో రమేష్, సిపివో, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది తదితరులు, పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పథకం దేశానికే ఆదర్శం



రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



ఇందిరమ్మ ఇళ్ళు లబ్ధిదారుల గృహవేశానికి ముఖ్య అతిథి గా హాజరై ప్రారంభించిన ప్ర భుత్వ విప్ మహమ్మద్ అలీ షబ్బీర్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 2 (ప్రజా జ్యోతి)** ఇందిరమ్మ ఇళ్ళు పథ కం దేశానికే ఆదర్శం అని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మ ద్ అలీ షబ్బీర్ అన్నారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక లో భాగం గా మంగళవారం పట్టణంలోని 42వ వార్డు రిక్షా కాలనీలో ఇందిర మ్మ ఇళ్లుల బ్ధిదారులు బైష్ ఠాకూర్ మంగళ, గణపత్ వార్ దేవమ్మ-వసంత్ రావుల గృహ ప్రవేశానికి ప్రభుత్వ విప్ తో కలిసి జి ల్లా కల క్టర్ రాజర్షిషా ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భం గా ప్రభుత్వం సలహాదారులు షబ్బీర్ అలీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం ఇళ్లులేని నీరుపేదల కళను నిజం చేస్తుందని, అందుకు ఇంది రమ్మ ఇళ్ల పథకం ద్వారా విడతల వారీగా లబ్ధి దారులకు 5 లక్షల రూపాయలను అందజేస్తుందని వివరించారు. ఈ సందర్భంగా లబ్ధి దారులతో మాట్లాడుతూ ఇంటి నిర్మాణానికి అయిన ఖర్చువివరాల ను తెలుసుకొని వారికీ నూతన గృహ ప్రవేశం సందర్భంగా శుభాకా ంక్షలు తెలిపారు. అనంతరం లబ్దిదారులకు ప్రభుత్వం తరపున వస్త్రా లను ప్రభుత్వ విప్, కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్ర మంలో ఎస్పీ అఖిల్ మహాజన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రా జేశ్వర్, గృహ నిర్మాణ శాఖ పి డి శంకర్, వార్డ్ కౌన్సిలర్ స్వాతి, ఇతర అధి కారు లు, లబ్ధి దారులు, వారి కుటుంబసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ పిల్లలకు దుస్తుల పంపిణీ



**నేరడిగొండ జూన్ 02 (ప్రజాజ్యోతి):**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని లకంపూర్ జి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామ సర్పంచ్ సెడెమకి సుజాత గంగాధర్ ముఖ్య అతిథిగా హాజరై పిల్లలందరికీ నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే పిల్లల్లో ఉత్సాహాన్ని నింపేందుకే ఈ దుస్తులను పంపిణీ చేసినట్లు తెలిపారు. కొత్త బట్టలు వేసుకున్న పిల్లలను చూసి, ఇతర పిల్లలు కూడా కేంద్రానికి రావడానికి మొగ్గు చూపుతారని, ప్రతి బిడ్డకూ అంగన్‌వాడీ విద్య అందాలన్నదే తమ ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ సెక్రెటరీ, మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాసరలో ఘనంగా రాష్ట్రావిర్భావ వేడుకలు.



**బాసర జూన్ 2 (ప్రజా జ్యోతి)** బాసర మండల కేంద్రంలో ప్రభుత్వ,ప్రైవేటు కార్యాలయాలలో మంగళవారం ఉదయం రాష్ట్ర13 వ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తాసిల్దార్ పవన్ చంద్ర జాతీయ పతాకం ఆవిష్కరించి,జాతీయ గీతపాలన చేశారు. పాఠశాలల విద్యార్థులకు స్వీట్లను పంచిపెట్టారు. అందరికీ రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**నేరడిగొండ, జూన్ 02 (ప్రజా జ్యోతి)** నేరడిగొండ మండల కేంద్రంలోని తహసీల్దార్ (ఎమ్మార్వో) కార్యాలయ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో కలీం జాతీయ జెండాను ఆవిష్కరించి, మండల ప్రజలకు, అధికారులకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతిని ధులు, మండల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో నేరడిగొండ మండల కాంగ్రెస్ కన్వీనర్ ఎలేటి రాజశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ అల్లూరి శివారెడ్డి, జిల్లా సెక్రెటరీ అగ్గు రమేష్, స్థానిక సర్పంచ్ నీలిమ రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, సబ్లె సంతోష్ సింగ్,ఆడే వసంత్, పండరి వీఆర్ఏ రాజారాంతో పాటు పలువురు మండల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# ఆదిలాబాద్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

### హాజరైన ప్రభుత్వ సలహాదారు (ఎస్సీ ఎస్టీ ఓబీసీ మైనారి టీ వెల్ఫేర్) మహమ్మద్ అలీ షబ్బీర్





**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 2 (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లాలో వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల్లో స్థానిక ఎమ్మెల్యేలు ఈ అవతరణ దినోత్సవం హాజరుకాగా ఆదిలాబాద్ లో జరిగిన ఈ వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ఎస్సీ ఎస్టీ ఓబీ సీ మైనార్టీ వెల్ఫేర్) మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవా న్ని పురస్కరించుకుని మంగ ళవారం కలెక్టరేట్ ప్రాంగణంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదా రులు (ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మై నార్టీ వెల్ఫేర్) మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా వి చ్చేసి జాతీయ పతాకావిష్కరణ గావించి, పోలీస్ గౌరవ వం దనాన్ని స్వీకరించారు. అంత కుముందు ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద, కలెక్టరేట్ ప్రాం గణంలోని అమరవీరుల స్థూ పం వద్ద, తెలంగాణ చౌక్ లోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్ర హానికి ప్రభుత్వ విప్, కలెక్టర్, ఎస్పీ, అతిథులు, పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి తన అధికారిక సందేశాన్ని అందించారు. అనంతరం రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ఇంద్రవెల్లి మండలం హీరాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని దుర్వ యేత్మ, తొడ సం పూర్ణాబాయి, దుర్వ కమ లాబాయి, ఆత్రం రత్నాబాయి, రాథోడ్ పుష్పలత లకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను అతిథుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల పథకంలో పురోగతిని సాధించడంలో కృషి చేసిన ఆదిలాబాద్ గ్రామీణ మండలం బుర్నూర్ గ్రామ సర్పంచ్ ఆత్రం గంగాధర్, పంచాయతీ కార్యదర్శి ఈ. రాకేష్, బోథ్ మండలం ధ న్నూర్ గ్రామ సర్పంచ్ అల్మరోహిని వినయ్ రెడ్డి, పంచాయ తీ కార్యదర్శి ఇందూరి శిరీష, బేల మండలం దోప్టాలా గ్రామ సర్పంచ్ బోడకుంటి వెంకటమ్మ, పంచాయతీ కార్యదర్శి జి.దేవన్నలకు ప్రసంశా పత్రాలను అందజేశారు. స్వయం ఉపాధి కోసం సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక పునరావా సపథకంలో భాగంగా ఇద్దరు ట్రాన్స్ జెండర్లకు ఒక్కొక్కరికి 75 వేల రూపాయల చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. కొత్తగా మీసేవా కేంద్రాల నిర్వాహణకు ఎంపికైన ఐదుగురికి మీసేవా కేంద్రాల మంజూరి పత్రాలను అందజేశారు. సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 13 మంది దివ్యాంగులకు సుమారు 7 లక్షల రూపాయల విలువ చేసే ఉపకరణాలను ఉచితంగాపం పిణీ చేశారు. ఇందులో మొబైల్ బ్యాడ్రీ ట్రై సైకిళ్లు ఉన్నాయి. అనంతరం కలెక్టర్ సమా వేశ మందిరంలో సిఏం-కప్ విజేతలను సన్మానించి, ప్రో త్సాహకంగా 10 వేల రూపా యలను ప్రభుత్వ విప్ అంద జేశారు. తెలంగాణగా రాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ అఖిల్ మ హా జన్, ఆదిలాబాద్ శాసన స భ్యులు పాయల శంకర్, అద నపు కలెక్టర్లు ఆర్.ఎస్.చిత్రు, ఎస్.రాజేశ్వర్, జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్, జిల్లా గ్రంథాలయ సం స్థ చైర్మన్ మల్లెపూల నర్స య్య, మున్సిపల్ చైర్ పర్సన్ బందారి అనూష, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, పట్టణ ప్రముఖులు, ప్రజా ప్ర తినిధులు, వివిధ శాఖల అధి కారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల త్యాగాలు చిరస్మరణీయం

**ఎమ్మెల్యే పాయల్ శంకర్**

**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆది లాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఉద్యమ కారులతో ప్ర త్యేక సమావేశం**

**ఉద్యమ కారులకు ఘనంగా సన్మానం**



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 2 (ప్రజా జ్యోతి)** ప్రత్యేక రాష్ట్రం కోసం చేసిన పోరాటం మరువ లేనిదనివారి త్యాగాలు చిరస్మరణీయమని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అభినందనలు ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్య మకారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారిని ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంక ర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమ కారులు చేసిన త్యాగాలు, పో రాటాలు వారి అంకితభావం అసాధారణమని కొనియాడా రు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ టానికి వేలాది మంది ఉద్యమ కారులు ఎన్నో కష్టాలు పడి, తమ జీవితాలను అర్పించారని గుర్తు చేశారు. తెలంగాణ కోసం అనేక రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు పోరాడాయని, నేడు ఆ పోరాటంలో పాల్గొన్న పలువురు వివిధ పదవులను అనుభవిస్తు న్నప్ప టికీ అసలు ఉద్యమకారులకు తగిన గుర్తింపు, సంక్షేమం ఇం కా పూర్తిస్థాయిలో అందలేదని అన్నారు. ఉద్యమకారుల స మస్యలను రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావిస్తానని, వారికి గౌరవ వేతనాలు (పెన్ష న్లు), ఇళ్ల స్థలాలు, ఇతర సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తా నని హామీ ఇచ్చారు. అదే విధంగా ఆదిలాబాద్ జిల్లా అభి వృద్ధికి తాను నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. యు వతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఆదిలాబాద్‌లో విమానాశ్రయం ఏర్పాటు, పారిశ్రామిక పార్కు స్థాపన కోసం ప్రభుత్వం వద్ద నిరంతరం ప్రయత్నాలు చేస్తున్నానని పేర్కొన్నారు. తెలంగాణ కోసం పోరాడిన ప్రతి ఉద్యమకారు డికి సమాజం రుణపడి ఉందని, వారి సేవలను ఎప్పటికీ మరువలేమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు,పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రశంసా పత్రం అందజేత



**బోథ్,జూన్ 2 (ప్రజా జ్యోతి)**బోథ్ మండలంలోని దన్నూరు గ్రామ సర్పంచ్ ఎల్మ రోహిణి రెడ్డి ప్రభుత్వ సలహాదారు, షబ్బీర్ అలీ, జిల్లా కలెక్టర్ రాజార్షి షా చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందు కున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరితగతిన జరిగినందున ఉత్తమ సేవలకు గుర్తించి ప్రశంసా పత్రం అందజేసినట్లుగా పేర్కొన్నారు. గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఈ కార్య క్రమంలో సెక్రెటరీ ఇందూరి శిరీష, తదితరులు పాల్గొన్నారు.

## సాకేరలో పంచాయతీ కార్యదర్శి కి సన్మానం



**సోనాల, జూన్ 02 (ప్రజాజ్యోతి):**సోనాల మండలంలోని సాకేర గ్రామపంచాయతీకి ఇటీవల బదిలీపై వచ్చి న, పంచాయతీ కార్య దర్శి మిథున్ చక్రవర్తిని సాకేర కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి ఘన ంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాదవ్ రామచందర్ మాట్లాడుతూ కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కార్యదర్శి ఆధ్వర్యం లో, గ్రామం అన్ని రంగాలలో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసు కెళ్లడంలోనూ, గ్రామ సమస్యలు పరిష్కరించడంలోనూ, ఆయన చొరవ చూపుతారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో సాకేర కాంగ్రెస్ నాయకులు జాదవ్ రామచందర్, ధారావత్ రమేష్, రాథోడ్ సంతోష్, జాదవ్ కాకజి పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ ఘనంగా టి ఆర్ ఎస్ జండా పండుగ



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 2 (ప్రజా జ్యోతి)** రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న టిఆర్ఎస్ పార్టీ జెండా పండుగలో భాగంగా ఆదిలాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో మంగళవారం జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర మహిళా వైస్ ప్రెసి డెంట్, జిల్లా అబ్జర్వర్ మేక లలిత, బోథ్ మాజీ ఎమ్మెల్యే బాపూరావు హాజరయ్యారు,ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పాలన కుంటు బడిందని ఇప్పుడు మొత్తానికే వెనుకబడిపో యిందని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రానికి టీఆర్ఎస్ పార్టీ బలమైన నాయకత్వంగా ఎదుగుతుందని అన్నారు, పాంచ జన్య సూత్రంతో కవితమ్మ ప్రజల వద్దకు వెళ్తుందని అన్నారు. పేద ప్రజలకు ఉచిత విద్య వైద్యం ప్రాము ఖ్యత తెలియజేస్తూ ముందుకు వెళ్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా నాయకులు వేణుగోపాల్ యాదవ్, అసపు ప్రమోద్, సాగంటి రమేష్, కార్తీక్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి గిరిజనుల సంక్షేమా భివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

## సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ -ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారి మంద మకరందు





**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 2, (ప్రజా జ్యోతి)**రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసి గిరి జనుల సంక్షేమం కొరకు, అభి వృద్ధి కొరకు ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని సమగ్ర గిరి జనాభివృద్ధి సంస్థ -ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారి మంద మక రందు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మంగళవా రం సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్టు అధి కారి కార్యాలయం ఆవరణలో నిర్వహించిన వేడుకలకు ఖా నాపూర్ నియోజకవర్గ శాస న సభ్యులు వెడ్మ బొజ్జు అధికా రులతో కలిసి హాజరై జాతీయ పతాకావిష్కరణ అనంతరం తెలంగాణ తల్లికి పూల సమ ర్పణ చేసి ప్రగతి నివేదిక సందేశాన్ని అందించారు. ఈ సం దర్భంగా ప్రాజెక్టు అధికారి మా ట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ కార్డులు, ఆధార్ అప్‌డేషన్, జన్‌ధన్ ఖాతాలు, పీఎం- కిసాన్ ప్రయోజనాలు, కిసాన్ క్రెడిట్ కార్డులు, కుల ధృవీకరణ పత్రాల జారీ కోసం విస్తృత ప్రచారాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.పి వి టి జి నివాస ప్రాంతాలలో గృ హ నిర్మాణం, రోడ్లు, త్రాగునీటి సరఫరా, విద్యుదీకరణ, అంగన్‌వాడీ కేంద్రాలు, మొబైల్ కనె క్టివిటీ, ఆరోగ్య సంరక్షణ సేవలు, బహుళార్ధసాధక సామా జిక కేంద్రాల కోసం ప్రతిపాదనలు సమర్పించబడి పనులు కొనసాగుతున్నాయని తెలిపా రు.సంక్షేమ ప్రయోజనాలను అందరికీ అందుబాటులోకితీ సుకురావడానికి, గ్రామ స్థాయిలో సేవల పంపిణీని బలో పేతం చేయడానికి గిరిజన గ్రామాలలో పిఎం-జుగాను అమలు చేయడం జరుగుతుందని, ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథ కాలకు ప్రాప్యతను మెరుగు పరచడానికి ఆదిసేవా కేంద్రాలు స్థాపించడం జరుగుతుం దని తెలిపారు.అంబేద్కర్ విదేశీ విద్యా పథకం ద్వారా విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసి స్తున్న గిరిజన విద్యార్థులకు ఆర్థిక సహాయం, మద్దతు అందించడంతో పాటు ఉన్నత విద్యను అభ్యసిస్తున్న అర్హు లైన గిరిజన విద్యార్థులకు పో స్ట్-మెట్రిక్, ప్రీ-మెట్రిక్ ఉపకార వేతనాలు అందించడం జరుగుతుందని తెలిపారు.గిరిజన యువత, మహిళల కోసం నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, వ్యవస్థాపకత ప్రోత్సాహం,ట్రైకార్ మద్దతుతో కూడి న ఆర్థిక సహాయ పథకాలను అమలు చేయడం జరుగుతుందని, చిన్న అటవీ ఉత్పత్తులకు విలువ జోడించి, వాటిని విక్రయించడం కోసం వన్‌ధన్ వికాస్ కేంద్రాలను ప్రోత్సహించడం జరుగు తుందని తెలిపారు. ప్ర భుత్వ విద్యావ్యవస్థ బలోపేతంలో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా గిరిజన సంక్షేమ పాఠశాల లలో మరమ్మతు, అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని, విద్యాసంస్థలన్నింటిలో పాఠశాల మౌలిక సదుపాయాలు, త్రాగునీటి సౌకర్యాలు, విద్యు దీకరణ, పారిశుధ్య సౌకర్యాలు కల్పించడం జరుగుతుంద ని తెలిపారు. ప్రధానమంత్రి జన్ మన్ క్రింద సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాం తంలోని అత్యంత బలహీన గిరిజన సమూహాల (పీవీటీజీ) నివాసాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి గృహ నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరుగు తుందని తెలిపారు. మారుమూల గిరిజన నివాస ప్రాంతాలలో నివసిస్తున్న పి వి టి జి కుటుంబాలకు సురక్షిత మైన, శాశ్వత గృహ వసతి కల్పించేందుకు మొత్తం 10 వే ల 836 పక్కా ఇంటి ప్రతిపాద నలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. త్రాగునీరు, విద్యుత్, రహదారి అను సంధానం, ఆరోగ్య సంరక్షణ, డిజిటల్ కనెక్టివిటీ వంటి ప్రాథమిక సౌకర్యాలతో పాటు సుర క్షితమైన గృహవసతిని కల్పిం చడం ద్వారా పి వి టి జి వర్గాల జీవ న నాణ్యతను మెరుగు పరచడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. అర్హులైన అన్ని పి వి టి జి కుటుంబాలకు సంపూర్ణ కవరే జీని సాధించేందుకు, వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల సమన్వయంతో గృహ నిర్మాణ కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. అత్యంత బలహీన గిరిజన వర్గాల సంక్షేమం, గౌరవం, సామాజిక-ఆర్థిక సాధి కారత పట్ల ప్రభుత్వ నిబద్ధత ను ప్రతిబింబిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో సంబం ధిత అధికారులు, ప్రజా ప్రతిని ధులు పాల్గొన్నారు.

**నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన ప్రాజెక్టు అధికారి**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో భాగంగా ఐటిడి ఏ ప్రాజెక్టు అధికారి మంద మకరందు ఒక నూతన ఒరవడికి నాంది పలికారు. ఉమ్మడి ఆదిలాబాద్‌లో నివసించే వివిధ ఆదివాసీ లలో ఒక్కో వర్గం ఒక్కో చెట్టును వారి ఆరాధ్య దైవంగా పూజిస్తారు. ఆదివాసి వర్గము, వారు పూజించే చెట్టు వివరాలు స్పష్టంగా తెలియజేసేలా సూచిక బోర్డు లు ఏర్పాటు చేశారు. అంతే కాక ఇటీ వల ప్రాజెక్ట్ అధికారి ఆదివాసీల సమగ్ర అభివృద్ధికి ఆవిష్కరించిన సప్తగిరి కార్యక్రమంలో ఉన్న వివిధ అంశాలను సైతం తెలియజేసేలా ఈ సూచిక బోర్డులో పొందుపరిచటం విశేషం.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**సోనాల, జూన్ 02 ( ప్రజాజ్యోతి ):**సోనాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి ప్రాంగణంలో వైద్యాధికారి నవీన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగాల ఫలంగా సిద్ధించిన తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులు పెరిగాయని, రోగులకు నాణ్యమైన వైద్యంతోపాటు ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## పొన్కల్ ప్రైమరీ పాఠశాలలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మామడ, జూన్ 02 (ప్రజాజ్యోతి):**మామడ మండల మండలం లోని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు. ప్రైమరీ పాఠశా లలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో పోన్కల్ గ్రామ సర్పంచ్ చిట్యాల లక్ష్మి రాజా రెడ్డి, మరియు గ్రామ నాయకులు అంగన్వాడీ టీచర్లు రామ, రాధా ఇందిరా సలోమీ,రేఖ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## సరస్వతి అమ్మవారి సేవలో విడీసీ అధ్యక్షులు లింగరావు.



**బాసర జూన్ 2 (ప్రజా జ్యోతి)** బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మ వారి సేవలో విడీసీ అధ్యక్షులు లింగరావు ఈరోజు ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో ఉండడంతో దర్శనం కోసం వెళ్లిన లింగరావు భక్తులకు గర్భగుడిలో సేవలు అందించి మానవత్వం చాటుకున్నారు.. ఇదే కాకుండా ఆయన గ్రామంలో ఎవరికి ఏ అవసరం ఉన్న ముందుండి సేవ చేస్తున్నారు..

## సోనాల మండలంలో ఇందిరమ్మ ఇండ్ల సామూహిక గృహప్రవేశాలు



**సోనాల జూన్ 02 ( ప్రజాజ్యోతి )** సోనాల మండలంలో రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని, జూన్ రెండవ తేదీన ఇందిరమ్మ ఇండ్ల సామూహిక గృహప్రవేశాల మహోత్సవం సోనాల, చింతల్ బోరి, గుబ్రాల తండా గ్రామాలలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మార్వో మల్లేష్ ముఖ్య అతిథిగా హాజరై, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సోనాల సర్పంచ్ బిందుజ సుధీర్ రెడ్డి, మండల కన్వీనర్ గాజుల పోతన్న మరియు హౌసింగ్ ఏఈ మధు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన యువకుడు అభినందించిన గ్రామస్తులు.



**బాసర జూన్ 2 (ప్రజా జ్యోతి)**నిర్మల్ జిల్లా బాసర మండలంలోని మైలాపూర్ గ్రామానికి చెందిన యువకుడు అంతగిరి గంగాధర్ మానవత్వం చాటుకున్నారు. గర్భిణీ మహిళకు అత్యవసరంగా రక్తం అవసరమవడంతో నిజామాబాద్ ఆసుపత్రికి వెళ్లి రక్తదానం చేశారు. సమయానికి స్పందించి ప్రాణాపాయ స్థితిలో ఉన్న మహిళకు సహాయం చేయడంతో గ్రామస్తులు గంగాధర్‌ను అభినందించారు.

## బాసర ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన విద్యార్థినులను అభినందించిన కలెక్టర్



ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 2 (ప్రజా జ్యోతి)పదో తరగతిలో ఉత్తమ ప్రతి భ కనబరిచి బాసర ట్రిపుల్ ఐ టీలో సీటు సాధించిన ఎస్సీ వసతిగృహ విద్యార్థినులు ప్రి యాంక, సమీక్ష, కె.స్ఫూర్తి, డి. మల్లేశ్వరిలను జిల్లా కలెక్టర్ రాజర్షిషా మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ విద్యార్థులు భవిష్యత్తు లో మరింత రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిం చారు. కృషి, పట్టుదల ఉంటే ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల నుండి సైతం ఉన్నత అవకాశాలు సాధించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి. సి.ఓ లలిత, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జిల్లా పర్యటన పూర్తిగా విఫలం:

**రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు**



మంచిర్యాల, 2, జూన్ (ప్రజా జ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ .రేవంత్ రెడ్డి ఇటీవల చేసిన మంచిర్యాల జిల్లా పర్యటన పూర్తి గా విఫలమైందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్య క్షుడు రఘునాథ్ వెరబెల్లి విమర్శించారు. బీజేపీ మంచిర్యాల జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆసిఫాబాద్ జిల్లా పర్యటన అనంతరం మంచిర్యాల జిల్లాకు వచ్చిన ముఖ్యమంత్రి జిల్లా అభివృద్ధికి సంబంధించిన ఎలాంటి హామీలు ఇవ్వకుండా వెళ్లిపోవడంతో ప్రజలు తీవ్ర నిరాశకు గురయ్యారని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో నెలకొన్న ప్రధాన సమస్యలు, అభివృద్ధి అవసరాలపై స్పందించకుండా కేవలం స్థానిక ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి భోజనం చేసి తిరిగి వెళ్లిపోయారని విమర్శించారు. ముఖ్యమంత్రి పర్యటన వల్ల జిల్లా ప్రజలకు గానీ, అభివృద్ధికి గానీ ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని రఘునాథ్ వెరబెల్లి అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లోని 14 హామీలలో కేవలం రెండు మాత్రమే అమలు చేసి మిగిలిన హామీలను విస్మరించిందని ఆరోపించారు. వడ్ల కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఆవైఫల్యాన్ని కప్పిపుచ్చుకు నేందుకు కేంద్ర ప్రభుత్వంపై నెపం మోపే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మంచిర్యాల నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎంత మేర నిధులు కేటాయించిందో స్థానిక ఎమ్మెల్యే శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన కోరారు. ఈ సమావే శంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్‌తో పాటు పెద్దపల్లి పురుషోత్తం, ఎనగందుల కృష్ణమూర్తి, గాజుల ముఖేష్ గౌడ్, అమిరిశెట్టి రాజ్‌కుమార్, కుర్రె చక్రవర్తి, గడ్డం స్వామిరెడ్డి, బేర సత్యనారాయణ, మెట్టుపల్లి జయరాం రావు, సంజీవ్ రావు, నల్ల రవి, బింగి ప్రవీణ్, ఈర్ల సదానందం, చిరం జీవి, పొన్నవేణి సదానందం, తిప్పని భీమయ్య, రావణవేణి శ్రీని వాస్, శివ, ఆవిడపు రాజబాబు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 2 (ప్రజా జ్యోతి) నేడు ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవమ్ ఘనంగా నిర్వహించారు.ముందుగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా నరేష్ జాదవ్ కాంగ్రెస్ శ్రేణులతో కలిసి మహనీయుల చి త్రపటాలకు పూలతో ఘనంగా నివాళులు అర్పించి జెండా ఆ విష్కరించి జాతీయ గీతం, తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆల పించారు. తదనంతరం డీసీసీ డా నరేష్ జాదవ్ మాట్లాడు తూ తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఏర్పాటు కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల త్యాగాలు తరతరాలు మరువలేనివని తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేని విధంగా అనేక సంక్షేమ పథకా లు అభివృద్ధి కార్యక్రమాలు చే పడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన తోపాటు జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఘనంగా పాల్గొన్న మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు



మంచిర్యాల, 2, జూన్ (ప్రజా జ్యోతి):తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హర్కర గోపాల్ రావు తో కలిసి మంచిర్యాల లంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఘనంగా పాల్గొన్న మంచిర్యాల కొక్కిరాల ప్రేమ్ సాగర్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్‌రావు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ సాధనలో అమరుల త్యాగాలను స్మరించుకుంటూ, రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చా రు. వేడుకల అనంతరం దివ్యాంగుల సంక్షేమ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు ఎలక్ట్రిక్ వీల్‌చైర్స్, స్కూటీలు, సైకిల్స్, ల్యాప్‌టాప్‌లు పంపిణీ చేశారు. అర్హులైన దివ్యాంగులకు ప్రభు త్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం కావాలని ఈసందర్భంగా అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య రెవెన్యూ అదనపు కలెక్టర్ రాములు మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు సభ్యులు, తెలంగాణ ప్రభుత్వ సెక్రటరీ జనరల్, పర్మనెంట్ వేజ్ బోర్డు సభ్యులు జనక్ ప్రసాద్ తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తు లేని వీరయ్య డి సి పి భాస్కర్ వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చాలి

**సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్**

**సిపిఐ జిల్లా కార్యాలయంలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు**



మంచిర్యాల, 2, జూన్ (ప్రజా జ్యోతి):పాలక ప్రభుత్వాలు తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల ను నెరవే ర్చాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ అన్నారు. సీపీఐ జిల్లా కార్యాలయంలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను సిపిఐ జిల్లా కార్యదర్శి రామడు గు లక్ష్మణ్ ఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిద్ధించి పన్నెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తెలంగాణ కోసం పోరాడిన పార్టీలను, సంఘాలను, ఉద్యమకారులను గుర్తించాలని అన్నారు. తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమ కారులకు న్యాయం చేయాలని, ఉద్యమ కాలం లో అమరులైన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గత పదేళ్లలో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారుల సంక్షేమాన్ని పట్టించుకోలేదని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారుల కోసం కమిటీ వేయడం సంతోషకరమని, కానీ కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా వెంటనే న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి ఖలీందర్ అలీఖాన్, జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల దాసు, జోగుల మల్లయ్య, లింగం రవి, జిల్లా సమితి సభ్యులు మిట్టపల్లి పౌలు, వనం సత్యనారాయణ, దేవి పోచన్న, కామెర దుర్గరాజ్, మిర్యాల రాజేశ్వర్ రావు, కాదండి సాంబయ్య, ఎగుడమొండి, పుజారి రామన్న, కుంచాల శంకరయ్య, పార్టీ ప్రజాసంఘాల నాయకులు తాళ్ళపెల్లి వీరయ్య, రొడ్డ నరేష్, బియ్యాల రాజేశం, రమేష్, నర్సయ్య, సిరికొండ రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిబాపులే విగ్రహావిష్కరణ పోస్టర్ ఆవిష్కరణ

**ఎమ్మెల్యే కోవ లక్ష్మీ చేతుల మీదుగా విడుదల**

**జూన్ 13న ఖమాన గ్రామంలో విగ్రహావిష్కరణ**



ఆసిఫాబాద్ జూన్ 2 ప్రజా జ్యోతి కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం జ్యోతిబాపులే విగ్రహావిష్కరణ పోస్టర్‌ను ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు శ్రీమతి కోవ లక్ష్మీ ఆవిష్కరించారు.వాంకిడి మండలం ఖమాన గ్రామంలో జూన్ 13వ తేదీన మహాత్మా జ్యోతిబాపులే విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు రూపొందించిన పోస్టర్‌ను ఎమ్మెల్యే కోవ లక్ష్మీ విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, స్త్రీ విద్యకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడు జ్యోతిబాపులే అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాలి సంఘం అధ్యక్షుడు సెండే వాసు, ఖమాన గ్రామ పటేల్ గంగారాం, గ్రామ అధ్యక్షుడు భరత్, మాలి సంఘం నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వాంకిడిలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

కాంగ్రెస్ కార్యాలయంలో జెండా ఎగురవేసిన మండల అధ్యక్షుడు



**ఆసిఫాబాద్ జూన్ 2 ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుర్నులే నారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తొలుత మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతం, తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపిం చారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గుర్నులే నారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రసాదించిన సోనియా గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరుల త్యాగాలు తరతరాలు మరువలేని వని కొనియాడారు. అమరవీరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ అభివృద్ధికి దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. ఆరు గ్యారెంటీల అమలుతో పేదల జీవితాల్లో వెలుగులు నింపుతోందని, ప్రజా ప్రభుత్వ పాలనను ప్రతి గడపకు తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో , ఓబీసీ సెల్ అ అధ్యక్షులు గణేష్ మాజీ ఎంపీటీసీ మారుతీ మాజీ ఉప సర్పంచ్ పేంటు. సినియర్ నాయకులు గుండయ్య,శివాజి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని టీబీజీకేఎస్ కార్యాలయంలో పథకావిష్కరణ



**మంచిర్యాల, 2 జూన్ (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా నస్పూర్‌లోని టీబీజీకేఎస్ కార్యాలయంలో ఘనంగా పథకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ యువ నాయకులు విజిత రావు, బ్రాంచ్ ఉపాధ్యక్షులు బండి రమేష్, కేంద్ర నాయకులు పానుగంటి సత్తయ్య, పొగాకు రమేష్, పార్టీ నాయకులు అక్కురుసుబ్బయ్య, మేరకు పవన్, వంగ తిరుపతి తదితరులు, అలాగే టీబీజీకేఎస్ బ్రాంచ్ నాయకులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన సింగరేణి కార్మికుల త్యాగాలను స్మరించుకున్నారు. "తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాడిన నల్ల సూర్యులుగా పిలవబడే సింగరేణి కార్మికుల పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది" అని ఆయన అన్నారు. సింగరేణి ప్రాంతంలో కార్మికులు ఎదుర్కొన్న కష్టాలు, ఉద్యమ సమయంలో వారు చూపిన అచంచల ధైర్యం, సమైక్యత రాష్ట్ర సాధనకు బలమైన పునాది వేశాయని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ అభివృద్ధి కోసం కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం టీబీజీకేఎస్ నిరంతరం కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమం మొత్తం తెలంగాణ జెండా ఆవిష్కరణ, నినాదాలతో ఉత్సాహభరితంగా సాగింది.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

తెలంగాణ రాష్ట్రం సిద్ధించడంలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకం

కుల, మతాలకు అతీతంగా విధులను నిర్వర్తించి తెలంగాణ అభివృద్ధికి పాటుపడాలి

క్యాంప కార్యాలయంలో, పోలీసు ముఖ్య కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ చే సిన జిల్లా ఎస్పీ

జిల్లా ప్రజలకు పోలీసు సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ

13 మంది సిబ్బందికి సేవా పథకాలు, 35 మందికి ప్రశంసా పత్రాలు అందజేత జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్





**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 2 (ప్రజా జ్యోతి)** జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో, పోలీసు ముఖ్య కార్యాలయంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ సిబ్బంది సమక్షంలో పోలీసు గౌరవ వందనాల నడుమ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, జిల్లా ప్రజల కు పోలీసు సిబ్బందికి రాష్ట్రవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మొదటగా రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ గోపి కృష్ణ ఆధ్వర్యంలోని బృందం జిల్లా ఎస్పీకి గౌరవ వందనాన్ని సమర్పించారు. మొదట గా జాతిపిత మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, తె లంగాణ తల్లి చిత్రపటాలకు పూలతో నివాళులర్పించి, పతాక ఆవిష్కరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఎందరో మంది ప్రాణ త్యాగాల నడుమ, ప్రతిఒక్కరి కృషి వల్లల భించిందని, సాధించిన తెలంగాణను అభివృద్ధి దిశగా తీసుకువెళ్లాలని సూచించారు. జిల్లాలో పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరూ విధులలో క్రమశిక్షణను, జవాబుదారీతనాన్ని కలిగి ఉంటూ కేటాయించిన విధులను నిర్వర్తిస్తూ భావిత రాలకు స్ఫూర్తిదాయకంగా ఉండాలని సూచించారు. సిబ్బందికుల మతాలకు, రాగద్వేషాలకు అతీతంగా విధులను నిర్వర్తించి భావితరాల ప్రజలకు, వారసులకు అభివృద్ధి చెందిన తెలంగాణ రాష్ట్రం అంద జేయడానికి కృషి చేయాల న్నారు. గతంలో విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించినందుకు గాను జిల్లాకు చెందిన 13 మంది సిబ్బందికి సేవా పథకాలు రాగా వారికి పథకాలను అందజేసే అభినందించారు. అదేవిధంగా నేరాలని యంత్రణలో, దొంగలను పట్టు కోవడంలో కీలకపాత్ర పోషిం చిన సిబ్బంది 35 మందికి ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పిలు పి మౌనిక ఐపిఎస్, బి సురేందర్ రావు,ఎఎస్పీ రుత్విక్ సాయి కొట్టె ఐపిఎస్, డీఎస్పీలు ఎల్ జీవన్ రెడ్డి, కమతం ఇంద్రవర్ధ న్, ఇన్స్పెక్టర్లు బి సునీల్ కుమార్, కె నాగరాజు, కె ఫణిదర్, బి డి ప్రేమ్ కుమార్, రహీం పాషా, రిజర్వ్ ఇన్స్పెక్టర్ డి వెంకటి, పోలీసు ముఖ్య కార్యాలయం ఏవో, సూపరింటెంట్లు, సిబ్బంది, రిజర్వ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎస్పీ నితికా పంత్

అమరవీరుల త్యాగాలు మరువలేనివి: ఎస్పీ

**ఆసిఫాబాద్ జూన్ 2 ప్రజా జ్యోతి** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ నితికా పంత్ ముఖ్య అతిథిగా హాజరై పోలీస్ అధికారుల నుంచి గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎస్పీ నితికా పంత్ జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులు, సిబ్బందికి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలను ఎప్పటికీ మరువలేమని కొనియాడారు. వారి త్యాగ ఫలితంగానే నేడు స్వరాష్ట్రంలో సగర్వంగా జీవిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల శాంతి భద్రతల పరిరక్షణకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజలకు మరింత మెరుగైన, పారదర్శక సేవలు అందించేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది సమష్టిగా కృషి చేస్తున్నారని తెలిపారు. నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం కూడా ఎంతైనా అవసరమని ఎస్పీ కోరారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందిన పలువురు పోలీస్ అధికారులు, సిబ్బందికి ఎస్పీ సేవా పథకాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమం అనంతరం అందరికీ మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) చిత్తరంజన్, కాగజ్‌నగర్ డీఎస్పీ వాహిదుద్దీన్, ఆసిఫాబాద్ డీఎస్పీ అశోక్, సీఐలు, ఎస్ఐలు, ఆర్ఐలు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం త్యాగాల ఫలితం

**అవినీతి, నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రజలకు 24/7 అందుబాటులో ఉండి సేవలు అందిస్తాం**

**రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**మంచిర్యాల, 2, జూన్ (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం త్యాగాల ఫలితం అని, అవినీతి, నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రజలకు 24/7 అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని, పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా గారు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ప్రజలకు, కార్యాలయ అధికారులకు, సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం మనందరికీ గర్వకారణమైన రోజని ఆయన పేర్కొన్నారు. ఈ రాష్ట్ర సాధన కోసం ఎందరో చేసిన త్యాగాలు, పోరాటాలు, అంకితభావం ఎప్పటికీ మరువలేనివని అన్నారు. ప్రతి సంవత్సరం జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహిస్తూ రాష్ట్ర సాధన వెనుక ఉన్న మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించిందని ఆయన వివరించారు. వ్యవసాయం, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు తదితర రంగాల్లో రాష్ట్రం ముందడుగు వేసిందని చెప్పారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు సామాజిక సామరస్యం, శాంతిభద్రతలు కూడా బలోపేతమయ్యాయన్నారు. రాష్ట్ర అభివృద్ధి అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు తన బాధ్యతను గుర్తించి కష్టపడి పనిచేసినప్పుడే మరింత పురోగతి సాధ్యమవుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో



ముందుకు నడిపించేందుకు ప్రజలు, అధికారులు, ఉద్యోగులు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో తెలంగాణ పోలీస్ శాఖ గత మూడు దశాబ్దాలుగా అంకితభావంతో పనిచేస్తోందని ఆయన అన్నారు. ఒకప్పుడు సమస్యాత్మక ప్రాంతాలుగా భావించిన ప్రాంతాల్లో ప్రస్తుతం ప్రశాంత వాతావరణం నెలకొన్నదని చెప్పారు. ప్రజలు భయాందోళన లేకుండా పగలు, రాత్రి స్వేచ్ఛగా సంచరించే పరిస్థితులు ఏర్పడ్డాయని, ఇది పోలీస్ శాఖ నిరంతర కృషి ఫలితమని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, అవినీతి, నిర్లక్ష్యానికి ఎట్టి పరిస్థితుల్లోనూ తావివ్వకుండా పారదర్శకంగా విధులు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ప్రజల భద్రత, సంక్షేమం కోసం 24/7 అందుబాటులో ఉంటూ సేవలందించేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన సేవా పతకాలను ఈ సందర్భంగా ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఏవో శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్లు, సీఐలు, వివిధ విభాగాల అధికారులు, ఎస్ఐలు, సిబ్బంది, సీపీఓ సిబ్బంది, స్పెషల్ పార్టీ మరియు ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

# 12వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక

**మంచిర్యాల, 2, జూన్ (ప్రజా జ్యోతి):**మంచిర్యాల జిల్లా కేంద్రంలోని 51వ డివిజన్ లక్ష్మీనగర్ కాలనీలో మంగళవారం 12వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం "జై తెలంగాణ ", "జోహార్ తెలంగాణ అమర వీరులకు" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మరియు బీసీ సంఘాల నాయకుడు గజెల్లి వెంకటయ్య మాట్లాడుతూ, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయ్యి 12 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ, ఇప్పటికీ రాష్ట్రంలో సీమాంధ్ర పెట్టుబడిదారుల ఆధిపత్యం కొనసాగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. తెలంగాణ ప్రజల అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా సీమాంధ్ర పార్టీలు వ్యవహరిస్తున్నాయని, రెండు రాష్ట్రాలుగా విడిపోయినప్పటికీ ప్రజలు కలిసే ఉన్నారన్న విషయాన్ని ఆంధ్ర పాలకులు విస్మరిస్తున్నారని అన్నారు. గత పదేళ్లుగా అమరావతిలో రాజధాని నిర్మాణం చేయలేని పాలకులు, తెలంగాణ పునర్నిర్మాణం పేరుతో ద్వేషాలను రెచ్చగొట్టే విధానాలకు స్వస్తి చెప్పాలని ఆయన హెచ్చరించారు. అలాగే తెలంగాణ మేధావులపై, మీడియాపై తప్పుడు కేసులు నమోదు చేయడం, ఉద్యమకారులపై దుష్ప్రచారం చేయడం ఆపాలని ఆంధ్ర పాలకులకు సూచించారు.



తొలి దశ, మలి దశ తెలంగాణ ఉద్యమంలో వేలాది మంది అమరుల త్యాగాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని గుర్తు చేశారు.ఇప్పటికైనా సీమాంధ్ర పాలకులు తెలంగాణపై ఆధిపత్య ధోరణిని విడిచిపెట్టకపోతే, గతంలో మాదిరిగానే "ఇడ్లీ సాంబార్ గో బ్యాక్", "ఆంధ్ర గో బ్యాక్" ఉద్యమం మళ్లీ ఉధృతమవుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, గౌరవ అధ్యక్షులు రాళ్లబండి రాజన్న, ప్రధాన కార్యదర్శి పూదరి నర్సయ్య, కార్యదర్శి ఏ రాజేశం, నాయకులు చిప్ప రామస్వామి, జి రాజిరెడ్డి, రాజన్న గౌడ్, జి లక్ష్మణ్, బాపు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు .

## మంచిర్యాలలో తెలంగాణ అమరవీరులకు ఘన నివాళి

## అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**మంచిర్యాల, 2, జూన్ (ప్రజా జ్యోతి):**తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డులో గల తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ గారు అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచివారి త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం మంచిర్యాల కలెక్టరేట్ లో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్, జిల్లా పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన వెనుక విద్యార్థులు, యువత, ప్రజల త్యాగాలు, ఉద్యమ స్ఫూర్తి ఉన్నాయని అన్నారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలు, త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా ప్రజా సంక్షేమం, సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ముందుకు సాగుతోందని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని ఆయన అన్నారు.అనంతరం తెలంగాణ ప్రభు త్వం దివ్యాంగుల సంక్షేమం కోసం అందజేస్తున్న మోటారు వాహ నాల (స్కూటీల) పంపిణీ కార్యక్రమంలో కూడా ఆయన పాల్గొ న్నారు. లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చెన్నూరులో ఘనంగా జెండా ఆవిష్కరణ

అమరవీరులకు కాంగ్రెస్ నాయకుల ఘన నివాళి



**మంచిర్యాల, 2 జూన్ (ప్రజా జ్యోతి):**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు చెన్నూరు టౌన్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, డీసీసీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డిల ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ జెండాను ఘనంగా ఎగురవేసి తెలంగాణ అమరవీరులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా చెన్నూరు టౌన్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, టౌన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. "జై తెలంగాణ జై కాంగ్రెస్" అనే నినాదాలతో అమరవీరులకు జోహార్లు అర్పించారు. చెన్నూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్న సూర్యనారాయణ పతాకావిస్కరణ చేశారు. ఈయన ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ త్యాగాలను స్మరించుకున్నారు. "తెలంగాణ ఉద్యమం అనేది ప్రజల ఆత్మగౌరవ పోరాటం. ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం సాధ్యమైంది. వారి ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి సాధించడమే నిజమైన నివాళి" అని ఆయన అన్నారు.

# తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది

**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు**



**మంచిర్యాల, 2, జూన్ (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంచిర్యాల పట్టణంలోని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నివాసంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎన్నో త్యాగాలు, పోరాటాలు, ఉద్యమాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాత అన్ని రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించిందని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధి కొనసాగాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ప్రతి తెలంగాణ బిడ్డకు గర్వకారణమని పేర్కొన్న ఆమె, రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మగౌరవాన్ని పరిరక్షిస్తూ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య--మహేష్, మంచిర్యాల కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కార్పొరేటర్ తూముల నరేష్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ జెండాలు, నినాదాలతో కార్యక్రమ ప్రాంగణం సందడిగా మారగా, నాయకులు పరస్పరం శు భాకాంక్షలు తెలుపుకున్నారు.

# తెలంగాణ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంచిర్యాలలో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు





## అమరవీరులకు ఘనంగా నివాళులు

**మంచిర్యాల, 2, జూన్ (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లాలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. సున్నంబట్టి ప్రాంతంలోని బీజేపీ కార్యాలయంలో సీనియర్ నాయకులు మున్నారాజ సిసోడియా జాతీయజెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా మంచిర్యాల మెయిన్ చౌరస్తాలో మైనార్టీ మోర్చా నాయకుడు జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అమరవీరుల స్తూపం వద్ద అమరుల త్యాగాలకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు తుల మధుసూదన్ రావు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన యువకులు, విద్యార్థులు, ఉద్యోగుల త్యాగాలు, బలిదానాల ఫలితంగానే సాధ్యమైందని పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్ర కల నెరవేరిన నేపథ్యంలో అమరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ పుట్టిన రోజునే తెలంగాణ రాష్ట్ర ప్రకటన చేసినప్పటికీ ఆ ప్రకటనను అమలు చేయడంలో జాప్యం జరిగిందని, అందువల్ల వందలాది మంది అమరులయ్యారని, వారి మరణాలకు కాంగ్రెస్ పార్టీ పూర్తి బాధ్యత వహించాలని వారు డిమాండ్ చేశారు. పార్లమెంటులో అప్పటి బీజేపీ నాయకురాలు సుష్మా స్వరాజ్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విద్యార్థులు, యువకుల ఆత్మబలిదానాలు ఆగాలని గట్టిగా వాదించారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కీలక పాత్ర పోషించారని నాయకులు గుర్తుచేశారు. నిధులు, నీళ్లు, నియామకాలు, ఆత్మగౌరవం అనే లక్ష్యాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం గత పదేళ్లలో అవినీతి, దోపిడీ, అక్రమాలకు గురైందని, అనంతరం వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని వారు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలోని ప్రస్తుత ముఖ్యమంత్రి సహా పలువురు ఉద్యమానికి వ్యతిరేకంగా ఉన్నవారే ఇప్పుడు అధికారాన్ని అనుభవిస్తున్నారని, ఇది ఉద్యమకారుల ఆకాంక్షలకు విరుద్ధమని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో సమర్థవంతంగా పాలన కొనసాగిస్తున్న బీజేపీకి తెలంగాణ ప్రజలు మద్దతు తెలిపితే రాష్ట్రంలో అభివృద్ధి, పారదర్శక పాలన సాధ్యమవుతుందని నాయకులు పేర్కొన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు క్రమబద్ధంగా అమలు కావాలంటే బీజేపీకి ప్రజలు పట్టం కట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, జిల్లా మాజీ అధికార ప్రతినిధి తుల మధుసూదన్ రావు, మున్నారాజ సిసోడియా, గోలి రాము, కాసెట్టి నాగేశ్వరరావు, బొలిశెట్టి తిరుపతి, బోయిని హరికృష్ణ, కాంతాల శ్రీనివాస్ రెడ్డి, రామ్ చందర్, రాజు, సుధాకర్, బానోతు దాస్య, తాజ్, బానోతు సూర్య, శ్రీధర్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీఎన్జీవో భవన్ మంచిర్యాల ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**మంచిర్యాల, 2 ,జూన్ (ప్రజాజ్యోతి):**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంచిర్యాల టీఎన్జీవో భవన్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో జాతీయ పతాకావి ష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి బొడ్డు శ్రావణ్ కుమార్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్ కుమార్ లు పాల్గొన్నారు. అదేవిధంగా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, రాంకుమార్, తిరుపతి, మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్ బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు యూసఫ్, రోశయ్య, సంజీవ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నాన్ని నెరవేర్చిన బహుజన్ సమాజ్ పార్టీ

**ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో తెలంగాణ ఏర్పాటుకు అనుకూలంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపించిన మాయావతి**



**మంచిర్యాల, 2 ,జూన్ (ప్రజాజ్యోతి):**తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో బహుజన్ సమాజ్ పార్టీ కీలక పాత్ర పోషించింద ని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి బహన్ కుమారి మాయావతి అధ్యక్షతన ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అనుకూలంగా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించారని గుర్తుచేశారు. అదే విధంగా రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో భాగంగా పార్లమెంట్ మరియు రాజ్యసభలలో 21 మంది పార్లమెంట్ సభ్యులు, 18 మంది రాజ్యసభ సభ్యులు తెలంగాణ ఏర్పాటుకు మద్దతు తెలిపినట్లు వారు వెల్లడించారు. చిన్న రాష్ట్రాల ఏర్పాటుతోనే పరిపాలన సౌలభ్యం సాధ్యమవుతుందని, ప్రజల అభివృద్ధికి దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని పేర్కొంటూ, రాజ్యాంగాన్ని తన మేనిఫెస్టోగా మలుచుకున్న బహుజన్ సమాజ్ పార్టీతోనే బహుజనుల అభివృద్ధి సాధ్యమవుతుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ప్రజానీకానికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి రామిళ్ళ మురళి, జిల్లా ఉపాధ్యక్షులు బోయినపల్లి సంతోష్ కుమార్, చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు గాజుల శంకర్, బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు దాగం శ్రీనివాస్, మంచిర్యాల నియోజకవర్గ అధ్యక్షులు బందారు రాజ్ కుమార్, చెన్నూరు నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎం. డి . మతిన్ ఖాన్, మంచిర్యాల పట్టణ నాయకులు కుమ్మరి కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాధన స్ఫూర్తిని కాపాడుకోవాలి

: మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు



**మంచిర్యాల, 2, జూన్ (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంచిర్యాల జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినట్లు మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు తెలిపారు. జిల్లా కేంద్రంలోని నస్పూర్ పట్టణంలో ఉన్న బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్ కుమార్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, టీబీజీకేఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు మాట్లాడుతూ, 14 ఏళ్ల అలుపెరుగని పోరాటం, ఉద్యమ రథసారథి కేసీఆర్ నాయకత్వం, అమరుల త్యాగాలు, విద్యార్థులు, ఉద్యోగులు, సబ్బండ వర్గాల సమిష్టి కృషి ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సాకారమైందన్నారు. ఆరుదశాబ్దాల కలను నిజం చేసిన తెలంగాణ ఉద్యమం దేశ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని అన్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాత తొలి పదేళ్లలో కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు ఇతర రాష్ట్రాలకు, కేంద్ర ప్రభుత్వానికి దిక్సూచిగా మారాయని చెప్పారు. తెలంగాణ ఉజ్వల ప్రస్థానంలో కేసీఆర్‌తో కలిసి నడిచిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు బాల్క సుమన్‌ను అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. ఢిల్లీ పార్టీల మాయమాటల పట్ల తెలంగాణ సమాజం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని, తెలంగాణకు మళ్లీ కేసీఆర్ నాయకత్వం అవసరమని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. అనంతరం నస్పూర్ పట్టణంలోని తెలంగాణ తల్లి (షిర్కే) విగ్రహం వద్ద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్ కుమార్, పార్టీ నాయకులు, టీబీజీకేఎస్ ప్రతినిధులు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు సమర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఇదే సందర్భంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని టూ టౌన్ (హమాలీవాడ) ప్రాంతంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, టీబీజీకేఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరేణి ఉద్యోగులతో పాటు రిటైర్డ్ కార్మికులకు కూడా ఉచిత ప్రమాద భీమా వర్తింపజేయాలి

సింగరేణి పెన్షనర్ల ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు




**మంచిర్యాల, జూన్ 2 (ప్రజా జ్యోతి):** సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులతో పాటు ప్రస్తుతం సేవలందిస్తున్న కార్మికులకు అమలవుతున్న ఉచిత ప్రమాద భీమా పథకాన్ని పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు కూడా వర్తింపజేయాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు .మేడ్చల్--మల్కాజిగిరి కార్పొరేషన్, ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని సుప్రభాత టౌన్‌షిప్‌లో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడారు. వివిధ దినపత్రికల్లో ప్రచురితమైన సమాచారం ప్రకారం సింగరేణి యాజమాన్యం బ్యాంకు ఖాతాలు ఉన్న ఉద్యోగులకు ఉచిత ప్రమాద భీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిసిందని, అదే తరహాలో పెన్షన్ ఖాతాలు ఉన్న బ్యాంకులతో ఒప్పందం చేసుకొని రిటైర్డ్ ఉద్యోగులకు కూడా ఈ భీమా పథకాన్ని వర్తింపజేయాలని ఆయన కోరారు. సింగరేణి సంస్థ అభివృద్ధికి దశాబ్దాల పాటు సేవలందించిన రిటైర్డ్ ఉద్యోగులు ప్రస్తుతం వృద్ధాప్యంలో ఆర్థిక, ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. ప్రమాదాలు సంభవించినప్పుడు కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే ఉచిత ప్రమాద భీమా అత్యవసరమని సంఘ నాయకులు అభిప్రాయపడ్డారు. సేవలో ఉన్న ఉద్యోగులకు అమలవుతున్న ఈ పథకాన్ని పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, వారి కుటుంబాలకు కూడా వర్తింపజేసి సామాజిక బాధ్యతను చాటుకోవాలని సింగరేణి యాజమాన్యాన్ని సంఘం కోరిందన్నారు . ఈ సమావేశంలో ఆళవందార్ వేణు మాధవ్‌తో పాటు ఉపాధ్యక్షులు బంగారి రాజయ్య, కంచె బీరయ్య, కొట్టే మల్లయ్య, సుద్దాల లక్ష్మీ నారాయణ, రాజనర్సు, సత్యనారాయణ, టి. శ్రీనివాస్, ఎ. ప్రభాకర్, ప్రతాప్ సింగ్, ఎం.డి. రఫిక్ అహ్మద్, బి. ప్రకాష్ రావ్, బంగారి మల్లయ్య, సర్జిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఘన వేడుకలు



**మంచిర్యాల, 2, జూన్ (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం (జూన్ 2) పురస్కరించుకుని మంచిర్యాల జిల్లా కేంద్రంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల శ్రీ సరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాల అధ్యక్షులు చందూరి మహేందర్ జాతీయ జెండాను ఆవిష్కరించి అమర వీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రజిని, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



**జన్నారం,జూన్2 (ప్రజాజ్యోతి)** జన్నారం మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో మంగళవారం రోజున తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ బక్కయ్య,ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ఉమర్ షరీఫ్, పోలీస్ స్టేషన్లో ఎస్.ఐ ఉదయ్ కిరణ్,అగ్నిమాపక కేంద్రంలో ఫైర్ అధికారి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ దుర్గం లక్ష్మీ నారాయణ,పొనకల్ గ్రామ పంచాయతీ లో సర్పంచ్ సుష్మ భూమేష్,జన్నారం గ్రామ పంచాయతీ లో సర్పంచ్ కళావతి నందు నాయక్,కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు నందు నాయక్, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు గుర్రం రాజారాం రెడ్డి, బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు మధుసూదన్‌రావు లు జాతీయ జెండాను ఆవిష్కరించారు.ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరులకు పూలమాలలు వేసి, మౌనం పాటించి వారి త్యాగాలను స్మరించుకున్నారు.ఈ వేడుకల్లో స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



**జన్నారం,జూన్2(ప్రజాజ్యోతి)** జన్నారం మండలంలోని తొమ్మిది గుడిసెల పల్లె గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల వద్ద పనులు చేస్తున్న ఉపాధి హామీ కూలీలకు మంగళవారం రోజున సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు, టి.జీ పల్లె గ్రామ సర్పంచ్ కుదిరె వెంకటి ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు ఎండలు పెరుగుతున్నాయని, వేడి గాలులు వీస్తున్నాయని కావున ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపీవో రవీందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముత్యం సతీష్, ఉప సర్పంచ్ విలాస్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్‌ను విమర్శించే నైతిక హక్కు కేటీఆర్‌కు లేదు

**యువతకు ఉద్యోగాలు కల్పిస్తున్నాము**

**పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**



**మంచిర్యాల, 2 జూన్ (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు పూర్తయిన అనంతరం కూడా యువతకు ఆశించిన స్థాయిలో ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించడంలో భారత్ రాష్ట్ర సమితి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ విమర్శించారు. ప్రజాపాలనలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామిక ప్రగతికి పెద్దపీట వేస్తోందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలను ఏర్పాటు చేసి యువతకు ఆధునిక సాంకేతిక రంగాల్లో శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. మంత్రి వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న శిక్షణా కేంద్రాల ద్వారా ప్రతి సంవత్సరం వేలాది మంది యువత ఉద్యోగ అవకాశాలను పొందుతున్నారని, యువతను అభివృద్ధి బాటలో నడిపించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని అన్నారు. అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో భారత్ రాష్ట్ర సమితి ప్రభుత్వం యువతకు ఉద్యోగాలు కల్పించడంపై దృష్టి పెట్టకుండా వారిని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుందని వంశీ కృష్ణ ఆరోపించారు. యువత ఆకాంక్షలను నెరవేర్చకుండా వారిని తప్పుదారి పట్టించడం, భావోద్వేగాలను రెచ్చగొట్టడం తప్ప ఆ పార్టీ నాయకత్వం చేసిన అభివృద్ధి ఏమీలేదని విమర్శించారు. ప్రస్తుతం ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శక పాలనతో రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షిస్తూ పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలను సృష్టిస్తోందని పేర్కొన్నారు. యువత రాజకీయ ప్రలోభాలకు లోనుకాకుండా తమ భవిష్యత్తుపై దృష్టి సారించి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ అభివృద్ధి, యువత సంక్షేమం, ఉపాధి కల్పనే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఈ దిశగా ప్రభుత్వం మరింత వేగంగా ముందుకు సాగుతుందని ఎంపీ గడ్డం వంశీ కృష్ణ స్పష్టం చేశారు.

## అటవీశాఖ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు.




**జన్నారం,జూన్2(ప్రజాజ్యోతి)**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జన్నారం డివిజన్ ఇంధనపెల్లి రేంజ్ పరిధిలో ఎఫ్ఆర్ఓ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో వాలీబాల్ టైగర్ పోటీలు నిర్వహించారు. ఈ వాలీబాల్ టోర్నీ లో కలమడుగు, ఇంధన పెల్లి ,కామనపెల్లి,కవ్వాల్ గ్రామాలకు చెందిన టీమ్ లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఇందనపెల్లి ఎఫ్ఆర్ఓ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అటవీ గ్రామాల్లోని యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా, చెడు మార్గాల్లో వెళ్ళకుండా సన్మార్గంలో నడవడానికి యువతకు ఇలాంటి క్రీడలు తోడ్పడతాయని అన్నారు. అలాగే అటవీరక్షణ, వన్యప్రాణుల రక్షణలో యువత సహకారం ఉండాలని, అడవులు మంచిగా ఉన్నప్పుడే పర్యావరణం కలుషితం కాకుండా ఉంటుందని అన్నారు. అదేవిధంగా అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల కదలికలు ఉంటాయి కనుక కవ్వాల్ టైగర్ జోన్ లో స్పీడ్ లిమిట్ ఉన్నందున వాహనదారులు నెమ్మదిగా వెళ్లాలని కోరారు.

# భారతదేశంలో 70 శాతానికి పైగా విద్యుత్ ఉత్పత్తి బొగ్గుపైనే ఆధారపడి ఉంది

**కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి**

**బొగ్గు రంగానికి చెందిన వాటాదారుల సమావేశం**



**మంచిర్యాల, 2, జూన్ (ప్రజాజ్యోతి):** భారతదేశంలో 70 శాతానికి పైగా విద్యుత్ ఉత్పత్తి బొగ్గుపైనే ఆధారపడి ఉందని, దేశ ఇంధన భద్రతకు బొగ్గు రంగం వెన్నెముకగా నిలుస్తోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. రాబోయే దశాబ్దాల్లోనూ దేశ ఇంధన అవసరాలను తీర్చడంలో బొగ్గు కీలక పాత్ర పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు . కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం జరిగిన లాభదాయకమైన వాటాదారుల సమావేశంలో దేశ బొగ్గు రంగానికి చెందిన ప్రముఖ పరిశ్రమల ప్రతినిధులు పాల్గొని కార్యాచరణ ప్రాధాన్యతలు, భవిష్యత్ ప్రణాళికలు, రంగాభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, బొగ్గు వాయుసీకరణకు కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన ప్రోత్సాహకాలతో పాటు ప్రభుత్వం చేపడుతున్న పలు సంస్కరణలను వివరించారు. ఈ చర్యలు బొగ్గు రంగంలో సాంకేతిక పురోగతికి, ఉత్పాదకత పెంపునకు, సుస్థిర అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. దేశ అభివృద్ధి లక్ష్యాల సాధనలో సమష్టి కృషి అవసరమని పేర్కొన్న ఆయన, వ్యాపార సౌలభ్యాన్ని మరింత మెరుగుపరుస్తూ “ఒకే బృందం” స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. “వికసిత భారత్” లక్ష్య సాధనలో బొగ్గు రంగం కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో ఎస్‌సీసీఎల్ సీఎండీ డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్, డైరెక్టర్ (పర్సనల్) గౌతమ్ పోత్రు, ఈడీ (కోల్ మూవ్‌మెంట్) అండ్ సీవీవో బి. వెంకన్న జాదవ్, డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ తదితరులు పాల్గొని కార్యాచరణ సామర్థ్యాన్ని పెంపొందించడం, బొగ్గు పరిశ్రమలో భవిష్యత్ వృద్ధి అవకాశాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.

## ఆర్‌కే--5 గని వద్ద ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం



**మంచిర్యాల, 2, జూన్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా లోని ఆర్‌కే--5 గని ఆవరణలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆర్‌కే--5 పిట్ సెక్రటరీ దుర్గం రవి కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా టీబీజీకేఎస్ సెంట్రల్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పొగాకు రమేష్ హాజరై జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా జాయింట్ సెక్రెటరీలు గోవిందుల రమేష్, చంద్రగిరి మల్లేష్, ఏరియా ఆర్గనైజింగ్ సెక్రటరీ చిప్ప రమేష్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ పాపి రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ జాడి శ్రీను, సి రిలే షిఫ్ట్ సెక్రటరీ తోట వెంకటేశ్, ట్రెజరర్ అటీకం శ్రీను , సీనియర్ నాయకులు ఉడాల మల్లేష్, ఎలవాక రాజేశం, రాజేశ్వర్ రెడ్డి, బండారి శ్రీను, సురేష్, వెంకటేష్, సారయ్య పాల్గొన్నారు. యువ నాయకులు అనపర్తి చిరంజీవి, రణవేణి శ్రీను, అనిల్, భాస్కర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తెలంగాణ రాష్ట్రం బిజెపి సహకారం వల్లే సాధ్యమైంది

**బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి**



**మంచిర్యాల, 2, జూన్ (ప్రజా జ్యోతి):** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడంలో భారతీయ జనతా పార్టీ కీలక సహకారం అందించిందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంచిర్యాల జిల్లా బీజేపీ కార్యాలయం వద్ద మంగళవారం నిర్వహించిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యం వహించగా, ముఖ్య అతిథిగా పాల్గొన్న రఘునాథ్ వెరబెల్లి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి వివిధ దశల్లో బీజేపీ మద్దతు ఇచ్చిందని, ముఖ్యంగా పార్లమెంటు స్థాయిలో పార్టీ సీనియర్ నాయకురాలు సుష్మా స్వరాజ్ చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకుని రాష్ట్ర ఏర్పాటుకు అనుకూల వాతావరణం తీసుకురావడంలో తమ పార్టీ పాత్రను ఆయన వివరించారు. అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా తెలంగాణను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. పెద్దపల్లి పురుషోత్తం, ఎనగందుల కృష్ణమూర్తి, గాజుల ముఖేష్ గౌడ్, అమిరిశెట్టి రాజ్‌కుమార్, కుర్రె చక్రవర్తి, గడ్డం స్వామిరెడ్డి, బేర సత్యనారాయణ, మెట్టుపల్లి జయరాం రావు, సంజీవ్ రావు, నల్ల రవి, బింగి ప్రవీణ్, ఈర్ల సదానందం, చిరంజీవి, పొన్నవేణి సదానందం, తిప్పని భీమయ్య, రావణవేణి శ్రీనివాస్, శివ, ఆవిడపు రాజబాబు, సతీష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు, మండల స్థాయి కార్యకర్తలు, యువ మోర్చా, మహిళా మోర్చా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జాతీయ గీతాలాపనతో పాటు తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు.

# శ్రీరాంపూర్ ఏరియాలో అట్టహాసంగా తెలంగాణ ఆవిర్భావ ఉత్సవం

తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో దేశంలో అగ్రగామిగా నిలుస్తున్నది శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్

తెలంగాణ ధూమ్‌ధాం డాన్సులు, తెలంగాణ రన్, ర్యాలీ జయశంకర్ విగ్రహం, అమరవీరుల స్థూపానికి ఘన నివాళులు





**మంచిర్యాల, 2, జూన్ (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో దేశంలో అగ్రగామిగా నిలుస్తోందని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం శ్రీరాంపూర్ ఏరియా పరిధిలో సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు అట్టహాసంగా సాగాయి. బతుకమ్మ ఆటలు, బోనాలు, ఒగ్గుడోలు నృత్యాలు, పోతరాజుల విన్యాసాలు, తెలంగాణ ధూమ్‌ధాం డాన్సులు, తెలంగాణ రన్, బైక్ ర్యాలీ, జాతీయ పతాకావిష్కరణ, జయశంకర్ విగ్రహం, అమరవీరుల స్థూపానికి నివాళులతో ప్రాంతమంతా పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఉదయం సేవాభవన్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి మునిగంటి శ్రీనివాస్ వేడుకలను ప్రారంభించారు. అనంతరం మహనీయుల వేషధారణలో సింగరేణి కళాకారుల బృందం, బతుకమ్మలు, బోనాలతో సింగరేణి సేవాసమితి సభ్యులు, ఒగ్గుడోలు, పోతరాజులు, ధూమ్‌ధాం కళాకారులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. సేవాభవన్ నుంచి షిర్కే సెంటర్ వరకు సాగిన ఈ ర్యాలీలో తెలంగాణ జానపద కళారూపాలు, డీజే పాటలు, ఆటపాటలు ఆకట్టుకున్నాయి. షిర్కే సెంటర్‌లో అధికారులు, ఉద్యోగులు, కళాకారులతో కలిసి జీఎం మునిగంటి శ్రీనివాస్ కూడా నృత్యం చేసి సందడి చేశారు. అనంతరం షిర్కే సెంటర్ నుంచి రాయల్ టాకీస్ వరకు తెలంగాణ రన్ నిర్వహించారు. అక్కడి నుంచి జీఎం కార్యాలయం ప్రాంగణంలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ చేపట్టారు. జయశంకర్ విగ్రహంతో పాటు అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరుల సేవలను స్మరించుకుంటూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. తదనంతరం జీఎం కార్యాలయం ఆవరణలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వ్యవసాయం, పారిశ్రామిక రంగం, మౌలిక సదుపాయాల అభివృద్ధి తదితర అన్ని రంగాల్లో దేశంలో అగ్రగామిగా ఎదుగుతోందన్నారు. వరి, మక్కల ఉత్పత్తిలో అగ్రస్థానంలో నిలిచిన తెలంగాణ పారిశ్రామిక అభివృద్ధిలోనూ వేగంగా ముందుకు సాగుతోందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం సింగరేణి సంస్థ గణనీయమైన అభివృద్ధి సాధించిందని, ఉద్యోగుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నదని తెలిపారు. థర్మల్ విద్యుత్ ఉత్పత్తి, రేర్ ఎర్త్ ఖనిజాల తవ్వకాలు తదితర కొత్త రంగాల వైపు సంస్థ అడుగులు వేస్తోందన్నారు. గత ఏడాది కొన్ని ప్రత్యేక పరిస్థితుల కారణంగా ఆశించిన స్థాయిలో ఉత్పత్తి జరగలేదని, ఈసారి వంద శాతం ఉత్పత్తి లక్ష్యంతో అధికారులు, ఉద్యోగులు సమిష్టిగా కృషి చేసి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. సాయంత్రం ప్రగతి స్టేడియంలో సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్తమ ఉద్యోగుల సన్మానాలు, వివిధ కళాప్రదర్శనలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం ఎన్. సత్యనారాయణ, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి బాజీ సైదా, అధికారుల సంఘం బ్రాంచ్ అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, డీజీఎం (పర్సనల్) అనిల్ కుమార్, ఏజీఎం (ఫైనాన్స్) సుమలత, ఏరియా ఇంజనీర్ రమణరావు, ఏజీఎం (సివిల్) నవీన్ కుమార్, ఐకే ఓసీపీ ప్రాజెక్టు అధికారి ఏ.వి. రెడ్డి, ఎస్ఆర్‌పీ ఓసీపీ ప్రాజెక్టు అధికారి సీహెచ్. వెంకటేశ్వర్లు, ఎస్ఆర్‌పీ గ్రూప్ ఏజెంట్ రవికుమార్, ఆర్కే-5 గ్రూప్ ఏజెంట్ ఎన్. శ్రీధర్, డీజీఎం (ఐఈడీ) రాజన్న, డీజీఎం (సివిల్) ఆనంద్ కుమార్, డీజీఎం (ఫారెస్ట్) హరినారాయణ, డీజీఎం (సేఫ్టీ) విజయ్ కుమార్, డిప్యూటీ సీఎంఓ రమేష్ బాబు, వివిధ విభాగాల అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జన్నారం ఎఫ్ఆర్ఓగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.కె.బాబా ఖాదర్ వలి

**జన్నారం,జూన్2(ప్రజాజ్యోతి)** జన్నారం ఫారెస్ట్ రేంజ్ అధికారిగా (ఎఫ్ఆర్ఓ)గా ఎస్.కె.బాబా ఖాదర్ వలి మంగళవారం రోజున బాధ్యతలు స్వీకరించారు.ఇంతకాలం జన్నారం ఎఫ్ఆర్ఓగా పనిచేసిన లక్ష్మీనారాయణ బదిలీ కావడంతో, ఆయన స్థానంలో మంగళవారం బాబా ఖాదర్ వలి నూతనంగా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ ప్రాంతాల్లో అక్రమ కలప రవాణా చేసిన, అక్రమంగా ఇసుక తరలించిన అట్టి వారిపై



కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. అటవీ సంపద పరిరక్షణకు ప్రజల సహకారం అవసరమని, అక్రమ కార్యకలాపాలను అరికట్టడానికి అందరూ ముందుకు రావాలని కోరారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

జాతీయ జెండా ఆవిష్కరించిన చైర్ పర్సన్ ఆకాష్



**ఆసిఫాబాద్ జూన్ 2** ప్రజా జ్యోతి ఆసిఫాబాద్ పట్టణ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ ఆకాష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు.అనంతరం జాతీయ గీతం, రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం అమరులైన వారి త్యాగాలను స్మరించుకున్నారు. పట్టణ అభివృద్ధి కి, పారిశుద్ధ్యానికి మున్సిపల్ పాలకవర్గం కట్టుబడి ఉందని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఎండి అహ్మద్, కమిషనర్ అంజయ్య, ఫ్లోర్ లీడర్ అబ్దుల్లా, కౌన్సిలర్లు చిలువేరు వెంకటేశ్వర్లు, బాలకృష్ణ, స్వప్నరాణి, సాలం బిన్ అహ్మద్, తారాబాయి, భాగ్యలక్ష్మి, ఆత్రం కృష్ణమ్మ, దూదల లక్ష్మి, కస్తూరి పుష్పలత, జి.నాగుబాయి, జేబా షేక్, మాజీ ఏఎంసీ చైర్మన్ గాదివేని మల్లేష్, మేనేజర్ సర్వర్, బీఆర్ఎస్ నాయకులు అశోక్, సాయి శ్రావణ్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రోటోకాల్ పాటించని కాంగ్రెస్ సర్కార్: బీఆర్ఎస్

ఆదివాసీ మహిళా ఎమ్మెల్యేను అవమానించిన సీఎం

ఆరు గ్యారెంటీలపై ప్రశ్నిస్తారనే మైక్ ఇవ్వలేదు: ఎక్స్ జెడ్పీటీసీ



కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం మండల అధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ ఆధ్వర్యంలో ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇటీవల జిల్లాలో జరిగిన అధికారిక కార్యక్రమంలో స్థానిక ఆదివాసీ మహిళా ఎమ్మెల్యే అని చూడకుండా ముఖ్యమంత్రి అవమానించారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు గురించి, నియోజకవర్గ సమస్యలపై ఎమ్మెల్యే ప్రశ్నిస్తారనే భయంతో మైక్ ఇవ్వకుండా ప్రోటోకాల్ పాటించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.సమస్యలపై ప్రశ్నిస్తే జవాబు చెప్పవలసి వస్తుందనే ఉద్దేశంతో ఎమ్మెల్యేను మాట్లాడనివ్వకుండా చేశారని విమర్శించారు. పక్క నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులకు సభాధ్యక్ష బాధ్యతలు కట్టబెట్టి ఇక్కడి ఆదివాసీ మహిళా ఎమ్మెల్యేను అవమానించడం దారుణమని పేర్కొన్నారు. ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని స్పష్టం చేశారు.ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులను గౌరవించని కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ప్రోటోకాల్‌ను గాలికొదిలేసిన కాంగ్రెస్ తీరుపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోందన్నారు.ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ మండల నాయకులు, సర్పంచ్ సతీష్, సింగిల్ విండో చైర్మన్ పెంటు అసితోష్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.